# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 21, మే 2024 | 16 పేజీలు


## ధాన్యం కొనుగోళ్ళను వేగం చేయండి



**ఈ నెలాఖరు వరకు 100శాతం పూర్తి కావాలి**

**రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలి**

**తడిసిన ధాన్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్ ఆర్వి కర్ణన్**

9 లో..

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్లను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర కుటుంబ, ఆరోగ్య సంక్షేమ శాఖ డైరెక్టర్, కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్ ఆర్వి కర్ణన్ అధికారులను ఆదేశించారు.

## బీజేపీలో ముసలం..!

- పార్లమెంట్ ఎన్నికల్లో జరిగిన అవకతవకలు
- మండలాధ్యక్షుడిని నిలదీసిన కార్యకర్తలు
- బహిర్గతమైనా అంతర్గత విభేదాలు

2 లో..

కోనరావుపేట,ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీలో ఒక్కసారిగా అంతర్గత విబేధాలు బహిర్గతమైయ్యాయి. బీజేపీ పార్టీలో సమావేశమైన కార్యకర్తలు జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో జరిగిన అవకతవకల పై మండలాధ్యక్షుడిని నిలదీశారు. కోనరావుపేట మండలంలో 43 బూత్ కమిటీలు ఉండగా, ప్రతి బూత్ కమిటీకి పార్టీ అదిష్టానం డబ్బులను అందజేసింది. కానీ ఆ డబ్బులను సక్రమంగా పంపిణీ చేయలేదని, నాయకుడి పై కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు.



2 లో..

## ఇంటి దొంగలపై చర్యలు ఇంతేనా..?

- మాయమైన స్క్రాప్ సంగతి ఏమిటి ?
- నిందితులు పార్టీ మారితే సరిపోతుందా
- రామగుండం బల్దియాలో ఎటుతేలని కోటి రూపాయల అవినీతి
- ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి

గోదావరిఖని, ప్రభాతవార్త: ఇంటి దొంగను ఈశ్వరుడు కూడా పట్టుకోలేడని మనకు అనాధిగా వస్తున్న ఒక వాస్తవమైన ముచ్చట. కానీ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరిగిన ఒక అక్రమ రవాణా బయటకు వచ్చి బహిరంగంగా ఆరోపణలు ఒక ఏడాది కాలం పొడవునా సాగినప్పటికీ అక్రమార్కులను ప్రభుత్వం ఏమి చేయలేక పోయింది. అప్పుడు ఆ అక్రమార్కులు అధికార పక్షంలో ఉన్నారనుకుంటే ఇప్పుడు ఆ సమస్య కూడా లేదనిపిస్తుంది. అందుకే ఇక్కడి ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ఈ ఉధంతంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, ప్రభుత్వానికి చెందిన లక్షల రూపాయల విలువైన మున్సిపల్ ఆస్తులు అక్రమంగా తరలించిన ప్రజాప్రతినిధులై తగిన చర్యలు తీసుకుంటే భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌ను కోరుతున్నారు.

## పర్మిట్ రూమ్‌లలో యథేచ్ఛగా అక్రమ సిట్టింగ్‌లు



- మామూళ్ల మత్తులో ఆబ్కారీ శాఖ అధికారులు ?
- విచ్చలవిడిగా ప్లాస్టిక్ గ్లాసుల వినియోగం
- పట్టించుకోని జిల్లా సంబంధిత అధికారులు

2లో...

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా వైన్స్ షాప్ నిర్వహకులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పర్మిట్ రూమ్‌లలో అక్రమ సిట్టింగ్‌లు నిర్వహిస్తున్నారు.

## ఏసీబీ వలలో కమలాపూర్ తహసీల్ధార్

కమలాపూర్, ప్రభాత వార్త: హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల తహసీల్ధార్ మాధవి, ధరణి పోర్టల్ ఆపరేటర్ రాకేష్ రూ. 5,000 రైతు నుండి తీసుకుంటుండగా ఏసీబీకి చిక్కారు. వరంగల్ ఏసీబీ డిఎస్‌పి పి. సాంబయ్య తెలిపిన వివరాల ప్రకారం.. హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని కన్నూరు గ్రామానికి చెందిన రైతు కాసరబోయిన గోపాల్ తన తండ్రి నుండి వారసత్వ వ్యవసాయ భూమి మూడు ఎకరాల రెండు గుంటలు తన పేరు మీద గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి 9వ తేదిన తహసీల్ధార్ మాధవి ని సంప్రదించారు.



2లో...



2 లో..

## అవినీతి తిమింగలం

- పంచాయతీ రాజ్ శాఖలో వసూళ్ల దందా
- లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీకి చిక్కిన సీనియర్ అసిస్టెంట్

సిరిసిల్ల బ్యూరో, మే 20, ప్రభాతవార్త : పంచాయతీ రాజ్ శాఖలో అవినీతి అక్రమాలకు అంతులేకుండా పోయింది. చేసిన పనుల కోసం బిల్లులు చెల్లించాలంటే వేలాది రూపాయలు డిమాండ్ చేస్తుండడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు.

# ఇంటి దొంగలపై చర్యలు ఇంతేనా ?

మొదటి పేజీ తరువాయి..

ఆ రోజులలో అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న ప్రముఖ నాయకులు చాలా విలువైన మాటలు మాట్లాడారు. అప్పుడు రామగుండం ప్రజలు ఈ నాయకుల మాటలను మనస్ఫూర్తిగా ఆహ్వానించారు. ఇప్పటికైనా సదరు నాయకులు వారి అధినాయకులు ఆరోపణలు, అభియోగం మోపబడిన వారిపై తగిన విధంగా విచారణ జరిపించి, తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అవినీతిక అడ్డాగా తయారైంది. గత రెండు, మూడు సంవత్సరాల క్రితం పాత మున్సిపల్ కార్యాలయంలో దాదాపు 80 నుంచి కోటి రూపాయల విలువజేసే పాత ఇనుము దొంగల పాలైంది. అలా మాయమైన విలువైన సామాను గురించి అధికారులు, లేదా ముఖ్యమైన ప్రజాప్రతినిధి ఎవరూ కూడా స్పందించ లేదు. అప్పటి పాలక వర్గంతోపాటు అధికారులు, ఈ సామాను తరలించారని బలమైన ఆరోపణలు వచ్చాయి. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కార్పొరేటర్లు సైతం పాలక వర్గంలోని కొందరు ప్రధాన బాధ్యుల కనుసన్నల్లోనే ఈ సామాను తరలి పోయిందని బలంగా బహిరంగంగా ఆరోపణలు వచ్చాయి. ఈ మేరకు అనేక మంది కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, మాజీ డిప్యూటీ మేయర్‌గా పని చేసిన నాయకులు సైతం రాష్ట్ర పురపాలక శాఖ మంత్రితోపాటు గవర్నర్ వరకు కూడా ఈ విలువైన సామాను గురించి ఫిర్యాదు చేశారు. మున్సిపల్ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు మాత్రమే గాకుండా ఈ ప్రాంతంలోని వివిధ పార్టీల నాయకులు, విద్యార్థి, యువజన నాయకులు సైతం రాష్ట్ర మంత్రికి, జిల్లా కలెక్టర్ నుంచి రాష్ట్ర గవర్నర్ వరకు ఫిర్యాదు చేశారు. మున్సిపల్ డైరెక్టరేట్, అడ్మినిస్ట్రేషన్ అధికారులకు కూడా ఫిర్యాదు చేశారు. ఎన్ని ఫిర్యాదులు చేసిన ఫలితం మాత్రం లేదు. ఆ రోజు ఫిర్యాదులు చేసిన కార్పొరేటర్లు ప్రస్తుతం అధికార పార్టీ సభ్యులుగా కూడా ఉన్నారు. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే ద్వారా లేదా వారైనా సదరు మున్సిపల్ దొంగల గురించి విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు భావిస్తున్నారు. అయితే అప్పుడు అధికార పక్షంలో ఉన్న సదరు నాయకులు ఇప్పుడు కూడా అధికార పక్షంలోనే ఉండటం గమనార్హం. ఎందుకంటే ఎక్కడ ఎట్ల ఉందో కానీ రామగుండంలో మాత్రం అధికారం మారిన వెంటనే వారు తెల్లవారే సరికి రాజకీయ పార్టీలు మారుతారు. ఇది ఇక్కడ ఒక ప్రత్యేకమైన సమస్యగా తయారైంది. ఒక వేల ఇక్కడి ఎమ్మెల్యే అలాంటి వారు వద్దని చీదరించుకున్నప్పటికీ మరో పక్క నాయకులతో చెప్పించుకొని రాజకీయంలో సాఫీగా మారుతారు. ఇంత ప్రావీణ్యం గల నాయకులకు తగిన గుణపాఠం కోసం అధికార పక్షం ఎలా స్పందిస్తుందోనని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారు.

# ఏసీబీ వలలో కమలాపూర్ తహశీల్దార్

మొదటి పేజీ తరువాయి..



తహశీల్ధార్ సూచనలతో మీ సేవలో 4830 రూపాయలు ఛలానా కట్టి ధరఖాస్తు ఫారంను తహశీల్ధార్ కు ఇచ్చాడు. మళ్ళీ 10వ తేదిన కార్యాలయంలో సంప్రదించగా ఫైల్ ను చూడడం కూడా చేయలేదు. దీనితో తహశీల్ధార్ మాధవి రైతు గోపాల్ ను ఆరువేల రూపాయలు డిమాండ్ చేసింది. 5వేల రూపాయలు తహశీల్ధార్ మాధవికి 1000 రూపాయలు ధరణి పోర్టల్ ఆపరేటర్ రాకేష్ కు ఇవ్వాలని చెప్పగా ఈనెల 18వ తేదిన తహశీల్ధార్ మాధవిని బాధితుడు గోపాల్ సంప్రదించగా 5000 రూపాయలకు ఒప్పుకున్నాడు. డబ్బులు ఇవ్వడం ఇష్టం లేని కాసరబోయిన గోపాల్ ఏసిబి ని ఆశ్రయించాడు. సోమవారం ఏసిపి డిఎస్పి పి. సాంబయ్య, ఇన్స్పెక్టర్లు రాజు, శ్యాంసుందర్ కలిసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. తహశీల్ధార్ ఆదేశాలతో ధరణి పోర్టల్ ఆపరేటర్ రాకేష్ 5000 రూపాయలు సదరు బాధితులు తీసుకుంటుండగా పట్టు పడడంతో తహశీల్ధార్ మాధవి, ఆపరేటర్ రాకేష్ ని ఏసిబి అధికారులు అరెస్టు చేశారు. వీరిని వరంగల్ ఏసిబి స్పెషల్ కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు.

# అవినీతి తిమింగలం

మొదటి పేజీ తరువాయి..

ప్రహరీ గోడ నిర్మాణానికి సంబందించిన బిల్లుల కోసం వెళితే లంచం అడగడంతో బాధిత కాంట్రాక్టర్ ఏసిబిని ఆశ్రయించాడు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌లో పంచాయితీ రాజ్ విభాగంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తోన్న బాస్కర్ రావు లంచం తీసుకుంటూ ఏసిబికి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఏసిబి డిఎస్పీ రమణమూర్తి కథనం ప్రకారం....గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో 2021 సంవత్సరంలో మైనారిటీ వేల్ఫేర్ ఫండ్‌తో కబ్రస్తాన్ ప్రహరీ గోడ నిర్మాణం 4.35 లక్షలతో గోలి వెంకటేష్ అనే కాంట్రాక్టర్ పూర్తి చేశాడు. ఈ నిర్మాణానికి సంబందించిన బిల్లులు నాలుగు మాసాల క్రితం మంజూరు కావడంతో పంచాయితీ రాజ్ శాఖలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న బాస్కర్‌రావును వెంకటేష్ సంప్రదించాడు. బిల్లులు కావాలంటే 8 వేలు తనకు లంచం ఇవ్వాలని బాస్కర్‌రావు డిమాండ్ చేశాడు. అన్ని డబ్బులు ఇవ్వలేనని బతిమిలాడగా చివరకు ఏడు వేలు ఇవ్వడానికి ఒప్పుకున్నారు. గత నాలుగు నెలలుగా బిల్లుల కోసం వెంకటేష్ తిరుగుతున్న పట్టించుకోలేదని లంచం ఇస్తేనే బిల్లులు చేస్తానని చెప్పడంతో ఏసిబిని ఆశ్రయించాడు. ఏడు వేల రూపాయల ను కలెక్టరేట్‌లోని పంచాయితీ రాజ్ శాఖ కార్యాలయంలో బాస్కర్ రావు తీసుకుంటుండంగా ఏసిబి అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. లంచం తీసుకుంటుండ గా పట్టుకున్న బాస్కర్‌రావును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఏసిబి డిఎస్పీ తెలిపారు. కాగా కలెక్టరేట్‌లో లంచం తీసుకుంటూ పట్టుబడిన సంఘటన కలకలం రేపుతోంది.



# పర్మిట్ రూమ్‌లలో యథేచ్ఛగా అక్రమ సిట్టింగ్‌లు

మొదటి పేజీ తరువాయి..

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మొత్తం 11 వైన్ షాపులు ఉండగా, అన్ని వైన్ షాపులలో సదరు వైన్స్ నిర్వహకులు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ఈ అక్రమ సిట్టింగ్‌లను కొనసాగిస్తున్నారు. బార్లను మైమరిపించే విధంగా వివిధ రకాల వంటకాలతో మద్యం ప్రియులను ఆకట్టుకుంటున్నారు. ఫిష్, చికెన్, బోటి, తలకాయ, కోడిగ్రుడ్ల వంటి పలు రకాల వంటకాలను అధిక ధరలకు విక్రయిస్తూ మద్యం ప్రియుల జేబులను గుల్లా చేస్తున్నారు. అంతేగాకుండా వైన్స్ షాపుల్లో విచ్చలవిడగా ప్లాస్టిక్ గ్లాసులను వినియోగిస్తున్నారు. ఒక్కో ప్లాస్టిక్ గ్లాస్‌కు 4 లేదా 5 రూపాయల చొప్పున వసూళ్లు చేస్తున్నారు. వీటితో వచ్చిన ఆదాయంను వివిధ శాఖల అధికారులకు నెల నెల మామూళ్ల రూపంలో ఇస్తున్నట్లు జిల్లా వ్యాప్తంగా చర్చించుకుంటున్నారు. మామూళ్లు అందడంతోనే ఎక్సైజ్ శాఖ అధికారులు వైన్ షాపు నిర్వహకులు ఇష్టానుసారంగా వ్యవహరించిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వ నియమ, నిబంధనలను గాలికి వదిలి వైన్స్ నిర్వహకులు తమ ఇష్టానుసారంగా సిట్టింగ్‌లను కొనసాగిస్తుండగా, వీరి వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగుతుంది. మద్యం ప్రియుల నుంచి వైన్స్‌ల నిర్వహకులు లక్షల రూపాయలను సంపాదిస్తున్నారు. అక్రమ సిట్టింగ్‌లపై పలు మార్లు వార్త దినపత్రికలో ప్రచూరించినప్పటికీ ఎక్సైజ్ అధికారులు తూతూ మంత్రంగా చర్యలు తీసుకుంటున్నారు. దీంతో వైన్స్ నిర్వహకులు మళ్లీ చర్యలు అనంతరం యథాతథంగా ఇష్టానుసారంగా తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా అబ్కారీ శాఖ అధికారులు స్పందించి అక్రమ సిట్టింగ్ లు చేపట్టకుండా వైన్స్ షాప్ నిర్వహకులపై కఠిన చర్య లు తీసుకోవాల ని పలువు రు కోరుతున్నారు.



# బీజేపీలో ముసలం..?

మొదటి పేజీ తరువాయి..

అదేవిధంగా ఎన్నికల రోజు మండలవ్యాప్తంగా కార్యకర్తల కోసం ఏర్పాటు చేసిన భోజనం సైతం నాణ్యమైనది అందించకుండా కార్యకర్తలను అవమానించారని ఆవేధన వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త పాటుపడుతుంటే, నాయకులు మాత్రం వారిని ఇబ్బందులకు గురిచేస్తూ, పార్టీ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలో పార్టీ పై పెరుగుతున్న అదరణ.ప్రజల్లో పెరగుతున్న విశ్వాసంను నిలబెట్టాల్సిన నాయకులు సక్రమంగా పని చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఎప్పుడూ ఇలా జరుగని సంఘటన కేవలం పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం ఇలాంటి అవకతవకలకు పాల్పడడం సరికాదని, జిల్లా స్థాయి మీటింగ్‌లో ఈ సంఘటన పై గట్టిగా చర్చించడం జరుగుతుందని కార్యకర్తలు అన్నారు. పార్టీలో మొదటి నుంచి ప్రతి కార్యకర్తలను కలుపకపోవడం లేదని, నాయకులకు నచ్చిన కార్యకర్తలకే పార్టీ మీటింగ్‌లు, కార్యక్రమాల విషయాలను వెల్లడించడం సరికాదని అన్నారు. ప్రజల హక్కుల కోసం అధికార పార్టీ పై పోరాటం చేయాల్సిన కార్యకర్తలు, నాయకులు, ఇలా పార్టీ ప్రతిష్టను దెబ్బతీసేలా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మండల నాయకత్వాన్ని కార్యకర్తలు హెచ్చరించారు. ఈ విషయమైనా బీజేపీ నాయకులను వివరణ కోరగా, ప్రతి పార్టీలో జరిగే విషయాలనీ, వెంటనే సమస్యలు సద్దుకుపోతాయని, ఏదైనా పార్టీ కోసం అందరం పని చేస్తామన్నారు. ఏది ఏమైనా బీజేపీ పార్టీలో జరిగిన ఈ సంఘటన మండలంలో చర్చనీయాంశంగా మారింది.

## హాశిష్ మత్తు మందుతో పోలీసులకు పట్టుబడిన అంతర్ రాష్ట్ర స్మగ్లర్

*వరంగల్ క్రైమ్,ప్రభాతవార్త:*

అతి ప్రమాదకరమైన హాశిష్ మత్తు మందును స్మగ్లింగ్‌కు పాల్ప డుతున్న అంతర్రాష్ట్ర స్మగ్లర్‌ను మట్టేవాడ పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. అరెస్టు చేసిన నింధితుడు నుండి సుమారు రూ.4,50,000 విలువైన తొమ్మిది వందల గ్రాముల గంజాయి ఆకుతో తయారు చేసిన హాశిష్ మత్తు పదార్థాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్ట్‌కు సంబంధించి వరంగల్ ఏసీపీ నందిరామ్ నాయక్ వివరాలను వెల్లడిస్తూ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు అంతర్ రాష్ట్ర స్మగ్లర్ కాకినాడా జిల్లా, ఏళేశ్వరం ఎర్రవరంకు చెందిన చింతల వెంకట రాజు అలి యాస్ బాబీ, వయసు 34, ప్రభుత్వ నిషేధిత మత్తు పదార్థంతో హంట్ రోడ్‌లోని ఏడు మోరిల ప్రాంతంలో అనుమానస్పదంగా తిరుగుతున్నట్లుగా పోలీసులకు సమాచారం రావడంతో మట్టేవాడ పోలీసులు తెలంగాణ నార్కోటిక్ అనాలాసిస్ విభాగం అధికారులతో కల్సి మత్తు పదార్థంను విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న నిందితుడిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా నిందితుడి వద్ద నిషేధిత మత్తు పదార్థం హాశిష్ గుర్తించిన పోలీసులు పంచుల సమక్షంలో మత్తు పదార్థాన్ని స్వాధీనం చేసుకొని నింధితుడిని అరెస్ట్ చేసి దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు.

## క్రైమ్ కానిస్టేబుల్ మీర్ మహమ్మద్ అలీని సత్కరించిన డిసిపి

*వరంగల్ క్రైమ్,ప్రభాతవార్త:*

వరంగల్ మట్వాడ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మీర్ మహమ్మద్ అలీని సోమవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో వరంగల్ సెంట్రల్ డిసిపి భారి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. విధి నిర్వహణలో అత్యంత ప్రతిభ కనబరిచిన అలీతో పాటు మట్వాడ క్రైమ్ సిబ్బంది డిఎస్ఐ లచ్చయ్య, ఏఎస్ఐ చంద్రమౌళి, కానిస్టేబుళ్లు తిరుపతి, హరినాథ్‌లను వరంగల్ సెంట్రల్ డిసిపి బారితో పాటు వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్, మట్వాడ సిఐ తుమ్మ గోపీలు అభినందించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌తో పాటు వివిధ రాష్ట్రాల నుంచి అంతర్రాష్ట్ర దొంగల ముఠాలను అతి తక్కువ సమయంలో పట్టుకోవడంలో కానిస్టేబుల్ అలీ ప్రతిభ కనబరచాడని పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు. గతంలో వరంగల్ కమిషనరేట్ పరిధిలోని పలుచోట్ల అంతర్రాష్ట్ర దొంగలు సుమారు రెండున్నర కిలోల బంగారాన్ని చోరీ చేయగా దాన్ని 24 గంటలలో ఛేదించి ఆ దొంగల గుట్టు రట్టు చేయడంలో కానిస్టేబుల్ అలీ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు.

## స్ట్రాంగ్ రూమ్ భద్రతను పరిశీలించిన సీపీ

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

ఇటీవల పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఎనుమాముల మార్కెట్లో ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములకు ఏర్పాటు చేసిన మూడు అంచెల భద్రతను వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝా సోమవారం ఆకస్మిక తనఖీ చేశారు. కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులు నిర్వహిస్తున్న విధులపై పోలీస్ కమీషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించడంతో పాటు స్ట్రాంగ్ రూములు మరింత భద్రత కోసం తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ కమీషనర్ సంబంధిత కేంద్ర బలగాలు, స్థానిక పోలీస్ అధికారులకు పలు సూచ నలు, సల హాలను అంద జేశారు. పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ పులి రమేష్, సిపి వెంట ఉన్నారు.

# తప్పుడు డాక్యుమెంట్లతో భూమిని అమ్మిన ఇద్దరు వ్యక్తులు అరెస్టు

### - ఎస్సై ఉపేంద్రచారి

చొప్పదండి ప్రభాతవార్త: చొప్పదండి పట్టణంలోని 301 సర్వేనెంబరులో తప్పుడు డాక్యుమెంట్లతో భూమిని అమ్మిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్సై ఉపేంద్రచారి తెలిపారు. వారు అందించిన వివరాల ప్రకారం చొప్పదండి శివారులోని సర్వేనెంబరు 301 లో గుర్రం రాంరెడ్డి అనే వ్యక్తికి 65 గుంటల భూమి ఉండేది. ఈ భూమిని గుర్రం రాంరెడ్డి 2010 లో ముసిపట్ల దేవేందర్ రెడ్డి, అన్నాడి శ్రీకాంత్ రెడ్డి అనే ఇద్దరు వ్యక్తులకు తన 65 గుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేసినారు. తర్వాత తన వాటాగా వచ్చిన 32 గుంటల భూమిని ముసిపట్ల దెవేందర్ రెడ్డి చొప్పదండికి చెందిన కొత్తూరు అంజయ్య, సుద్దాల దేవయ్యలకు 2019 లో విక్రయ ఒప్పందం ఉపసంహరించుకోలేని జిపిఎ చేసినారు. తర్వాత సదరు భూమిలో 6 గుంటల భూమిని నిందితులుసుద్దాల వెంకటస్వామి, కొత్తూరి ఆంజనేయులు సుల్తాన్‌పూర్ గ్రామము ఎలిగేడుమండలంనకు చెందిన చిలుక బాలమ్మకు రిజిస్ట్రేషన్ చేసినారు. తర్వాత కల్లెం అంజిరెడ్డి అనేవ్యక్తికి పై నిందుతులు మిగితా 26 గుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేసినారు. అట్టి 301 సర్వేనెంబరులో సుద్దాల వెంకటస్వామికి కొత్తూరి అంజయ్యలకు ఎలాంటి భూమి హక్కు లేకుండా పాత జిపిఎ డాక్యుమెంటుతో కరీంనగర్‌కు చెందిన వైద్యుల మహేందర్ రెడ్డి అనునతని దగ్గర సుమారు ఎనిమిది లక్షల రూపాయలు తీసుకుని దొంగ రిజిస్ట్రేషన్ చేసినారు. అతనికి మోఖ ఇప్పిస్తామని చాలా రోజుల నుండి తప్పించుకుంటూ తప్పేది లేక భూమి లేదు, ఏమి లేదు ఇంకోసారి అడిగితే అంతు చూస్తానని బెదిరించినారు. అని ఫిర్యాదుదారు వైదుల మహేందర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణలో నేరం రుజువుకావడంతో నిందితుడు సుద్దాల వెంకటస్వామి, కొత్తూరి ఆంజనేయులను అరెస్టు చేసి రిమాండుకు తరలించామని ఎస్సై తెలిపారు.

# ఆన్‌లైన్ మోసానికి లక్షల్లో మాయం

### ఏపీకే పేరిట సైబర్ నేరగాళ్ల మోసం
### నల్గురు ఖాతాలలో రూ. 3లక్షల 25వేల 400 మాయం
### ఖాళీ ఖాతాబుక్‌లతో బ్యాంక్ ఎదుట బాధితుల ఆవేదన

గంభీరావుపేట, ప్రభాతవార్త: ఆన్‌లైన్ మోసానికి లక్షలు మాయమయిన సంఘటన సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలో వెలుగుచూసింది. ఏపీకే పేరిట సైబర్ నేరగాళ్ళ నల్గురి రైతుల ఖాతాలలోని రూ. 3లక్షల 25వేల 400లు మాయం చేశారు. వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రానికి చెందిన కోటయ్యగారి రాజేందర్‌రెడ్డి ఖాతా నుండి రూ. 45వేల 500, దండు నరేష్ ఖాతా నుండి రూ. 44వేల 900, లింగారెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఖాతా నుండి రూ. 50వేలు, కోటయ్యగారి లత ఖాతా నుండి రూ. 1లక్ష 85వేలు, మాయమయ్యాయి. ఆయా వారిఫోన్లకు మెసేజ్‌లు, కాల్స్ వచ్చి క్లిక్ చేసిన వెంటనే వారి ఖాతాలలోని డబ్బులు మాయమయ్యాయి. ఒక్కొక్కరి ఖాతాలోని డబ్బులు డ్రా చేయకుండానే మాయం కావడంతో ఆవక్కయినబాధిత రైతులు ఖాళీ ఖాతాబుక్‌లతో బ్యాంక్ ఎదుట ఆవేదన వ్యక్తంచేశారు. మోసపోయిన బాధితులంతా స్థానిక యూనియన్ బ్యాంక్ ఖాతాదారులే కావడం ఇక్కడ విశేషం. సైబర్ నేరగాళ్ల వలలో మోసపోయిన బాధితులంతా బ్యాంక్ మేనేజర్ వద్దకు వెళ్లి తమ గోడు వెలబోసుకోగా సైబర్ నేరగాళ్ల మోసాలకు బ్యాంక్ వారు చేసేది ఏమి ఉండదని రోజుకు వందల మంది ఖాతాదారులు సైబర్ నేరగాళ్ల మోసాలకు బలయిపోతున్నారని బ్యాంక్ మేనేజర్ వారికి వివరించినట్లు సమాచారం. నాల్గు రోజుల వ్యవధిలోనే నల్గురి రైతుల ఖాతాలలోని డబ్బులు రోజుకు ఒక్కరి ఖాతా నుండి మాయం ఖావడం పలువురు చర్చించుకుంటున్నారు. జరిగిన సంఘటనపై బాధితులు సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.



### సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
### యూనియన్ బ్యాంక్ మేనేజర్ రవి

సైబర్ నేరగాళ్ల మోసాల పట్ల బ్యాంక్ ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని యూనియర్ బ్యాంక్ మేనేజర్ ఎం. రవి అన్నారు. సైబర్ మోసానికి బలయిన నల్గురు రైతుల పట్ల స్పందించి మాట్లాడారు. బ్యాంక్ నుండి ఏ ఖాతాదారునికి లింక్‌లు పంపడంలేదని తెలిపారు. సైబర్ నేరగాళ్ల పంపే లింకులకు బ్యాంక్‌కు ఏలాంటి సంబంధం లేదన్నారు. సైబర్ నేరగాళ్ల పంపే లింక్‌లను క్లిక్ చేయకూడదని, అదేవిధంగా వారు కాల్స్ చేసి అడిగే సమాచారానికి, వారు పంపే మెసేజ్‌లకు స్పందించకూడదన్నారు. సైబర్ నేరగాళ్ల మోసాల పట్ల ఖాతాదారులు జాగ్రత్తగా ఉండాలని కోరారు. బ్యాంక్ వారు ఏలాంటి మెసేజ్‌లు, లింక్‌లు, ఫోన్ కాల్స్ చేయదన్నారు. ప్రతి ఒక్క ఖాతాదారుడు తమ ఖాతాలోని డబ్బుల పట్ల జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. ఖాతాలోని డబ్బులు సైబర్ నేరగాళ్ల చేతిలోకి పోయాక బ్యాంక్ వారు ఏమి చేయలేరని తెలిపారు. వారి పట్ల జాగ్రత్తగా ఉండడమే ఏకైక మార్గమని పేర్కొన్నారు.

## చెరువు అక్రమణకు గురికాకుండా చూడాలి

### -ఈటల రాజేందర్‌కు వినతి పత్రం అందజేత

**అనంతగిరి ప్రభాతవార్త:** అనంతగిరి మండల పరిధిలోని వాయల సింగారంలో గల ఊర చెరువు ఆక్రమణకు గురి కాకుండా చూడాలని ఆ గ్రామానికి చెందిన పలువురు ముదిరాజ్ సంఘం సభ్యులు రైతులు మాజీ మంత్రి ఈటల రాజేందర్‌కు వినతిపత్రం అందించారు. చెరువుపైనే 350 మత్స్యకార కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయని, అక్రమంగా చెరువలో మట్టి తవ్వి మునక భూములను పైకి లేఫి అక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకొని ఆక్రహనకు గురికాకుండా చూడాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఇప్పటికే 150 ఎకరాల శికం భూమిలో చెరువు మట్టితో పూడ్చి నింపారని, చెరువు పైనే ఆధారపడి సేద్యం చేసుకుంటున్న రైతులకు భవిష్యత్తులో నీటి కష్టాలు ఎదురవుతాయని వారి దృష్టికి తీసుకువెళ్లారు. అధికారులచే వెంటనే ఎఫ్‌టిఎల్ సర్వే చేయించి చెరువు చుట్టూ బౌండరీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో వంగవీటి శ్రీనివాసరావు, పగిడి రామారావు, శీలం సైదులు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే వ్యక్తి మృతి

శంకరపట్నం, ప్రభాత వార్త: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శంకరపట్నం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.... శంకరపట్నం మండలం తాడికల్ జాతీయ రహదారిపై టివిఎస్ టు వీలర్ ను లారీ టిప్పర్ ఢీకొని పర్వతం ఎల్లయ్య (58) అక్కడికక్కడే మృతి చెందారు. మృతి చెందిన వ్యక్తి స్వగ్రామం మానకొండూర్ కాగా తాడికల్ బంధువుల దగ్గరికి వెళ్తుతుండగా టిప్పర్ ఢీకొట్టినట్లు గ్రామస్థులు తెలిపారు. వెంటనే కేశవపట్నం ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డి సంఘటన స్థలానికి చేరుకోని విచారణ చేపడుతున్నారు.



### -- మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని ధర్నా....

మృతి చెందిన మృతదేహంతో కుటుంబ సభ్యులు జాతీయ రహదారిపై మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని ధర్నా నిర్వహించారు. వరుస సంఘటనలు డిపిఎల్ సంస్థ వాహనాలు ఇష్టానుసారంగా నడుపుతూ ప్రమాదాలకు గురి చేస్తున్నారు. వీరిపై వెంటనే అధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# నేరాలు-దారుణాలు

## అక్రమంగా తయారు చేస్తున్న 15 లీటర్ల గుడుంబా పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త. రామగుండం కమిషనరేట్ పెద్దపల్లి జోన్ ధర్మారం పోలీస్ స్టేషన్ పరిధిలోని బొమ్మారెడ్డి పల్లిలో గుడుంబా అక్రమంగా తయారు చేసి అమ్ముతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ తన సిబ్బందితో కలిసి తనిఖీలు చేశారు. అక్కడ సుమారు 15 లీటర్ల గుడుంబాను వారు గుర్తించారు. గుడుంబా అమ్ము తున్న వ్యక్తి అజ్మీరా రాజేశంను విచారించి,స్వాధీన పరుచుకున్న గుడుంబా, నిందితున్ని తదుపరి విచారణ నిమిత్తం ధర్మారం పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు.



## విద్యుత్ షాక్‌తో రెండు గేదెలు మృతి

సుల్తానాబాద్, ప్రభాతవార్త. మండలంలోని సుద్దాలలో విద్యుత్ తీగలు తెగిపడి ఒజ్జ సదయ్య, దూడం రాములుకు చెందిన రెండు గేదెలు విద్యుత్ షాక్‌తో మృతి చెందాయి. నిరుపేద కుటుంబానికి చెందిన తమకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి, ఆదుకోవాలని బాధితులు అధికారులను కోరుతున్నారు.



## విద్యుత్ షాక్‌కు గురై గేదె మృతి

ముత్తారం, ప్రభాతవార్త. ముత్తారం మండలం సీతంపేట గ్రామానికి చెందిన మోతే జక్కయ్యకు చెందిన బర్రె విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం బర్రెలు రోజూ వారీలాగా సోమవారం ఉదయం మేతకు వెళ్లి విద్యుత్ టాన్స్‌ఫార్మర్ పక్కన గడ్డి మేస్తుండగా, 11కెవి ట్రాన్స్‌ఫార్మర్ తీగలకు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. గేదె విలువ సుమారు 40వేల రూపాయలుంటుందని బాధితుడు వాపోయాడు. విద్యుత్ శాఖ అధికారులు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బాధితుడు జక్కయ్య కోరారు.



## ఎంపిఓపై కలెక్టర్‌కు ఫిర్యాదు

ముత్తారం, ప్రభాతవార్త. ముత్తారం మండల ఎంపిఓ వేణు మాధవ్‌పై సోమవారం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన బొల్లంపల్లి సంతోష్ గౌడ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. పంచాయతీ రాజ్ చట్టాన్ని బేఖాతరు చేస్తూ మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో ఒక్కో గ్రామ పంచాయతీకి ఒక్కో విధంగా ఎంపిఓ వేణు మాధవ్ వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఎంపిఓ శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఈ ఫిర్యాదులో కోరారు.

## స్ట్రాంగ్ రూమ్ భద్రతను పరిశీలించిన సీపీ

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ: ఇటీవల పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఎనుమాముల మార్కెట్లో ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములకు ఏర్పాటు చేసిన మూడు అంచెల భద్రతను వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝా సోమవారం ఆకస్మిక తనఖీ చేశారు. కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులు నిర్వహిస్తున్న విధులపై పోలీస్ కమీషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించడంతో పాటు స్ట్రాంగ్ రూములు మరింత భద్రత కోసం తీసుకోవాల్సి న చర్యలపై పోలీస్ కమీషనర్ సంబంధిత కేంద్ర బలగాలు, స్థానిక పోలీస్ అధికారులకు పలు సూచ నలు, సల హాలను అంద జేశారు. పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ పులి రమేష్, సిపి వెంట ఉన్నారు.

# మృతి చెందిన స్వర్ణకారుని కుటుంబానికి ఆర్థికసాయం

*కోరుట్ల, ప్రభాతవార్త*




పట్టణానికి చెందిన స్వర్ణకారుడు ఇందూరి నరసింహ (25)అనే యువకుడు ఆర్థిక ఇబ్బందులతో ఇటీవల ఆత్మహత్యకు పాల్పడ్డారు. కాగా ఆయన కుటుంబానికి తెలంగాణ రైతు సంక్షేమ సమితి నాయకులు యువకుని కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు జస్టిస్ బెజ్జారం చంద్రశేఖర్ మాట్లాడుతూ జీవితంలో కష్టాలు అనేక ఎదురవుతాయని, కఠినమైన పరిస్థితులు ఎదురుపడుతాయని, అలాంటప్పుడే కాస్త సహనంతో సంయమనంతో ధైర్యంగా ఎదుర్కోవాలని ఎవరూ కూడా ఆత్మహత్యలు చేసుకోవద్దని తెలుపుతూ ఆ కుటుంబ సభ్యుల్లో ధైర్యాన్ని నింపారు. అనంతరం రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సంక్షేమ సమితి ట్రెజరర్ శ్రీగద్దె కిరణ్, రాష్ట్ర నాయకులు చిలివేరి రవికుమార్, అజయ్, వనపర్తి క్రాంత్‌కుమార్, మ్యాడరపు నరేష్, శ్రీపాద సతీష్, సుఖీభవ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బొక్కెనపల్లి నాగరాజు, నాయకులు శ్రీగద్దె శేఖర్, ప్రముఖ న్యాయవాదులు వనతడుపుల అరుణ్‌కుమార్‌చారి, శివ దురిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ

## ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉన్నదని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ 32వ వార్డు భీష్మనగర్‌కి చెందిన మత్స్య కార్మికుడు,బిఆర్ఎస్ కార్యకర్త కొండ్ర విద్యాసాగర్ గత వర్షాకాలంలో చేపల వేటకు వెళ్లి వరదలో చిక్కుకొని మరణించగా బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ ప్రమాద భీమా ద్వారా మంజూరైన 2 లక్షల రూపాయల విలువ గల చెక్కును బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం మోతె రోడ్డులో వారి భార్య కొండ్ర జమున,కుటుంబ సభ్యులకు అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం కలిగిన బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రమాదవశాత్తు మరణిస్తే బిఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుంది.కార్యకర్తలకు అండగా నిలుస్తున్న పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని రాష్ట్రంలో 60 లక్షల పైచిలుకు మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారని జగిత్యాల నియోజకవర్గంలో 50 వేల మంది పైగా సభ్యత్వం తీసుకున్నారని అన్నారు.సభ్యత్వం తీసుకోవడం వల్ల 2 లక్షలు అందజేయడం జరిగిందని కుటుంబానికి ఆర్థికంగా భరోసాగా ఉంటుందని అన్నారు.ఇప్పటి వరకు 25 మందికి పైగా ఇన్సూరెన్స్ చెక్కులు అందజేయడం జరిగిందని అన్నారు.మత్స్య కార్మికుల సంక్షేమం కోసం సాహసోపేతంతో కూడుకున్నదని అని అన్నారు.మిషన్ కాకతీయ,ఉచిత చేప పిల్లల పంపిణీ,లైవ్ జాకెట్లు,వ్యాన్‌లు,మోపెడ్‌లు ఇవ్వడం జరిగిందని,చెరువులకు హద్దులు సైతం గుర్తించడం జరిగిందని,కుల వృత్తులు,సంఘాల అభివృద్ధికి నిధులు కేటాయించారని అన్నారు.రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులకు కొండ్రా జమున,విద్యాసాగర్ కుటుంబ పక్షాన దన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోరే గంగమల్లు,సంఘం అధ్యక్షులు శంకర్,మోతె మాజీ సర్పంచ్ జుంబర్తి శంకర్,మాజీ కార్యదర్శి నర్సయ్య,వార్డు యూత్ అధ్యక్షులు బింగి శేఖర్,నాయకులు లింగారెడ్డి,సిరికొండ మహేష్,రాజేష్,రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలలో ముదిరాజ్‌లకు అవకాశం కల్పించాలి

*నర్సంపేట, మే 20, ప్రభాతవార్త*



స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజ్‌లకు అవకాశం కల్పించాలని మెపా సంఘం డివిజన్ అధ్యక్షులు పెండ్యాల యాదగిరి అన్నారు. నర్సంపేట డివిజన్‌లోని కార్యాలయంలో జరిగిన సమవేశంలో ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌ల జనాభా అధికంగా ఉన్నందు వలన వివిధ పార్టీల్లో కష్టపడి పనిచేసునతన్న ముదిరాజ్‌లకు ఆయా పార్టీల్లో రానున్న స్థానిక ఎన్నికలలో టికెట్స్ ఇవ్వాలని అన్నారు. నఅంతరం జిల్లా ప్రధాన కారనయదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో నర్సంపేట డివిజన్ నాయకుల కృషి అద్బుతంగా ఉందని రానున్న కాలంలో ఈ డివిజన్‌లో అన్ని ముదిరాజ్ సంఘాల నాయకులను కలుపుకొని ముందుకు వెళతామని అన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు నిమ్మనబోయిన అశోక్, మెపా డివిజన్ గౌరవ అధ్యక్షులు పిట్టల కుమార్, దోని, చేరాలు, బూసాని రమేష్, నేదురు రాజేందర్, మోటం రవి, నాయిని వేణు, రాజమౌళి, ఓరుగంటి కుమారస్వామిలు పాల్గొన్నారు.

# గూడుకోల్పోయిన బాధితులకు నష్టపరిహారం అందించాలి

*నల్లబెల్లి, మే 20, ప్రభాతవార్త*



ఇటీవల వీచిన భారీ గాడుపు దుమారంతో పాటు అకాల వర్షాలతో పూర్తిగా ఇండ్లు దెబ్బతిని గూడును కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని దళిత సంఘాల ఆధ్వర్యంలో తహసీల్దార్ రాజేష్‌కు సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దళితసంఘాల నాయకులు, బట్టు సాంబయ్య బొట్ల నరేష్‌లు మాట్లాడుతూ నల్లబెల్లి మండల కేంద్రంతో పాటు గుండ్లపహాడ్, మేడపల్లి, రాంపూర్, కొండాపూర్, మూడుచెక్కలపల్లి గ్రామాలలో గాడుపు దుమారంతో పాటు అకాల వర్షాలతో ఇండ్ల పైకప్పులు, ఇండ్లు, నేలమట్టం కావడంతో బాదితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆ బాధిత కుటుంబాలకు తక్షణ విపత్తు సహాయంగా జిల్లా కలెక్టర్ ద్వారా అదజేయడంతో పాటు ప్రభుత్వం వెంటనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేసి త్వరితగతిన నిర్మించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసినట్లు వారు తెలియజేశారు.

# రాకేష్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలి

*చెన్నారావుపేట, మే 20, ప్రభాతవార్త*

బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ బలపర్చిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక అభ్యర్థి ఏనుగు రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎంపిపి అశోక్ అన్నారు. సోమవారం కరపత్రాలను ఆవిష్కరించిన సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన వంద రోజుల్లో నిరుద్యోగులకు నిరుద్యోగబృతి, డీఎస్సి నోటిఫికేషన్, ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇవ్వటంలో విఫలమైన కాంగ్రెస్ పార్టీపై గర్జించి ప్రశ్నించే గుణం కలిగిన వ్యక్తన్నారు. పట్టభద్రులు అధిక మెజార్టీతో రాకేష్‌రెడ్డిని గెలిపించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బుర్రి తిరుపతి, మాజీ సర్పంచ్ బోడ భద్దునాయక్, మండల నాయకులు మహేందర్‌రెడ్డి, రమేష్‌నాయక్, సతీష్, శ్రీధర్‌రెడినడ, వార్డు మెంబర్లు, గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కోరుట్ల వార్త



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*కోరుట్ల, ప్రభాతవార్త*



పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2003-06సంవత్సరాల్లో బీఏ గ్రూప్‌కు చెందిన పూర్వ విద్యార్థులంతా కలిసి సోమవారం తాము చదువుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆత్మీయ సమ్మేళ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్య బోధనలు నేర్పిన అధ్యాపకులు వెంకన్న, తిరుపతి, ప్రస్తుత ప్రిన్సిపాల్ వాసవీలను ఘనంగా సన్మానించారు. రాజేందర్‌రెడ్డి అనే పూర్వ విద్యార్థి ఇంగ్లీష్‌లో పీహెచ్‌డీ సాధించగా ఆయనను అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. అనంతరం పూర్వవిద్యార్థులు చదువుకున్న సమయంలో చేసిన అల్లర్లు గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# యువకుని రక్తదానం

*కోరుట్ల టౌన్, ప్రభాతవార్త*



పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న లాస్యప్రియ అనే యువతికి బి-పాజిటివ్ అత్యసరమైంది. విషయం తెలిసిన సేవాదళ్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు సేవాదళ్ అధ్యక్షుడు చిలువేరి మహేష్ 4వ సారి రక్తదానం చేసి ఆదుకున్నాడు. రక్తదానం చేసిన మహేష్‌ను వైద్యులు, ఆస్పత్రి సిబ్బంది, రోగి బంధువులు అభినందించారు.

# నేడే విద్యుత్ సరఫరాకు అంతరాయం

*కోరుట్ల అర్భన్, ప్రభాతవార్త*

పట్టణంలో విద్యుత్ లైన్ మరమ్మత్తుల దృష్ట్యా కోరుట్ల పరిధిలోని వెంకటాపూర్ సబ్ స్టేషన్ సాయిబాబా వ్యవసాయ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ అధికారులు తెలిపారు. లైన్ మరమ్మతుల దృష్ట్యా డి-40కెనాల్ ఏరియా, సాయిబాబా మందిరం వెనుక, మాదాపూర్ కాలనీ ఏరియా, సంగెంరోడ్, కావేరి గార్డెన్ నుండి రెడ్డి పటా్వరి డైరీ ఫామ్ వరకు ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందన్నారు. విద్యుత్ అంతరాయానికి రైతులు సహకరించాలని కోరారు.

# బ్రహ్మోత్సవాల వేడుకలలో వైభవంగా సాగిన సుదర్శన నరసింహహోమం

*నర్సంపేట, మే 20, ప్రభాతవార్త*

స్థానిక నర్సంపేట పట్టణంలోని ద్వారకపేట గ్రామంలో శ్రీవేణుగోపాల స్వామి అధ్యాయన ఉత్సవం బ్రహ్మోత్సవ కార్యక్రమం ముగింపు రోజు సోమవారం ఉదయం ఆలయం చైర్మన్ గందం నరేందర్ గుప్తా ఆధ్వర్యలో నిత్య అర్చకులు ఆరుట్ల వెంకటచార్యులు శ్రీధర్, ఆచార్యుల బృందం పూజ నిర్వహణలో, సుప్రభాత సేవలో సుదర్శన నరసింహహోమం, 9 హోమగుండాల ఏర్పాటులో 27 మంది దంపతుల గంట లక్ష్మారెడ్డి శ్రీలత, బొమ్మనేని నారాయణరెడ్డి, నాగరాణి, పొన్నం రాజేష్, శ్రీలత, గుండబోయిన రామచందర్, నీరజ, బురుగు రాజేంద్రప్రసాద్, రాధిక, యంవి.శ్రీకార్, అనూష పాలాయి శ్రీనివాస్ అమరావతి, శ్యామ్‌శెట్టి తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల పర్యవేక్షణ లోపం

### ఖాతాదారుల డబ్బులు స్వంతానికి వాడుకున్న చిల్వాకోడూర్ పోస్ట్‌మాస్టర్

### ఒకే చోట ఏళ్లుగా విధుల నిర్వహణ



గొల్లపల్లి,ప్రభాతవార్త :

గొల్లపల్లి మండలంలో బ్రాంచ్ పోస్టు మాస్టర్లపై అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల బిపిఎమ్‌లు ఖాతాదారుల డబ్బులు స్వంతానికి వాడుకుంటున్న ఘటనలు వెలుగు చూస్తున్నాయి.గొల్లపల్లి మండలంలో 13 బ్రాంచ్ పోస్టు ఆఫీసులుండగా కొంతమంది పోస్టు మాస్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని కొంతమంది బిపిఎమ్‌లు ఖాతాదారుల సొమ్ములు కాజేస్తున్నారని పలువురు ఖాతాదారులు ఆరోపిస్తున్నారు.దానికనుగుణంగా ఇటీవలి సంఘటనలు చూస్తే నిజమే అనిపిస్తుంది.గత కొద్ది రోజుల క్రితం మండలంలోని ఒక బ్రాంచ్ పోస్టు మాస్టర్‌పై ఉన్నతాదికారులకు పిర్యాదు రాడటంతో అదికారులు విచారణ జరిపి సస్పెండ్ చేశారని సమాచారం.తాజాగా వెలుగు చూసిన ఘటన ప్రకారం మండలంలోని చిల్వాకోడూర్‌లో బ్రాంచ్ పోస్టు ఆఫీసు పరిధిలో చిల్వాకోడూర్, గోవిందుపల్లి, లక్ష్మీపూర్,బీంరాజ్‌పల్లి గ్రామాలు ఉండగా గత పది సంవత్సరాలుగా బ్రాంచ్ పోస్టు మాస్టర్‌గా ఇక్కడే విధులు నిర్వహిస్తూ స్థానికంగా నివాసం ఉంటూ ప్రజలకు నమ్మకంగా మొదులుతున్నాడు.గ్రామాలలోని ప్రజలకు పోస్టు ఆఫీసులోని పథకాలపై అవగాహన కల్పిస్తూ డిపాజిట్‌లు సకరించేవాడు.గత రెండు మూడు సంవత్సరాల నుండి ప్రజలు పోస్టు ఆఫీసులో ఆర్థి ఖాతాలలో ,డిపాజిట్ చేయ్యమని ఇచ్చిన డబ్బులను ఖాతాలలో జమ చెయ్యకుండా స్వంతానికి వాడుకున్నాడని బాధితులు వాపోతున్నారు.

**సుకన్య సమృద్ధి యోజన డబ్బులు స్వంతానికి......**

కేంద్రం ప్రభుత్వం పథకం అయిన సుకన్య సమృద్ధి యోజన పథకం ఆడపిల్ల పెళ్లి కోసం పేద మద్య తరగతి ప్రజలు నెలనెలా ఖాతాలో జమచేస్తే వాటికి వడ్డీతో కలిపి పెళ్లికి అందిస్తారని చిల్వాకోడూర్ బిపిఎమ్ పరిదిలో ఉన్న గ్రామాలకు చెందిన వారు నెలనెలా ఈ పథకంలో డబ్బులు చెల్లిస్తున్నారు.ఖాతాదారుల పాస్‌బుక్‌లలో ఎంటర్ చేస్తున్న ఆన్‌లైన్‌లో మాత్రం నమోదు చేసేవాడు కాదు.అయితే ఖాతాదారుల సొమ్మును వాడుకుంటున్న పోస్ట్ మాస్టర్ వాటికి సంబంధించి ఎలాంటి ఆదారాలు దొరకకూడదు అన్న ఉద్దేశ్యంతో పై అధికారులు తనిఖీ కోసం వస్తున్నారని చెప్పిఖాతాదారుల నుంచి పాస్ బుక్స్ తీసుకొని వెళ్లాడని ఖాతాదారులు వాపోతున్నారు.ప్రైవేట్ సంస్థల్లో పెట్టుబడులు పెడితే సురక్షితంగా కాదని ప్రభుత్వ సంస్థల్లో కష్టపడి సంపాదించిన డబ్బు తమ భవిష్యత్తు అవసరాల కోసం పొదుపు చేస్తే ఆ మొత్తాన్ని పోస్టు మాస్టర్ కాజేయడంతో ఏం చేయాలో తెలియక ఖాతాదారుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**మూడ నెలల కిందటే సస్పెండ్.....**

సదరు పోస్టు మాస్టర్‌పై పిర్యాదు రావడంతో మూడు నెలల కిందటే సస్పెండ్ చేశారు.సోమవారం గొల్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో చిల్వాకోడూర్ పోస్టుమాస్టర్‌పై అధికారులు పిర్యాదు చేశారు.

**మాకు పిల్లలు లేరు**
**బొమ్మెన గంగవ్వ-రాజయ్య**



మాకు పిల్లలు లేరు ,వృద్దాప్యంలో పోషణ కోసం అక్కరకు వస్తాయని పొలం అమ్మిన రూపాయలు తొమ్మిది లక్షలు పోస్టు ఆఫీసులో నెల వారి మిత్తి కోసం 2021లోడిపాజిట్ చేశాం మాకు నెలనెలా వడ్డీ తెచ్చి ఇచ్చేవాడు.మాకు ఎలాంటి బాండ్ పేపర్ ఇవ్వలేదు.అనుమానం వచ్చి పోస్టు ఆఫీసుకు వెళ్లి చూసుకునే సరికి అందులో డబ్బులు డిపాజిట్ చెయ్యలేదని అధికారులు తెలిపారు.మా వద్ద ఉన్న రూపాయలు మొత్తం అతనికే ఇచ్చి పోస్టాఫీసులో డిపాజిట్ చెయ్యమని ఇచ్చాం మాకు న్యాయం చేసి ఆదుకోవాలి.

## జగిత్యాల వార్త

## సామాజిక అంశాలపై జిల్లా పోలీస్ కళ బృందం ద్వారా ప్రజలకు అవగాహన

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు బీర్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రేకులపల్లి గ్రామంలో పోలీస్ కళాబృందం వారు మూడ నమ్మకాలు,ఆత్మహత్యలు నివారణ, రోడ్డు ప్రమాదాలు,ట్రాఫిక్ నియమాలు,గల్ఫ్ ఎజెంట్‌ల మోసాలు,సైబర్ మోసాలు,నివారణపై అవగాహన సిసి కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్సై గౌతమ్ పవార్ మాట్లాడుతూ ఈ మద్యకాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని ఎవరైనా మోసపోయినట్లయితే 1930 నంబర్‌కు పిర్యాదు చేయాలని తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని అన్నారు.యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని,తాగి డ్రైవింగ్ చేయరాదని,లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని,హెల్మెట్ దరించాలని ప్రజలకు జాగ్రత్తలు సూచించారు.మంత్రాలు,తంత్రాలు మూడ నమ్మకాలు నమ్మవద్దని,గ్రామాల్లో ఏ సమస్య ఉన్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో తెలుపాలన్నారు.లేదా 100 కి డయల్ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై గౌతమ్ పవార్,గ్రామ ఎంపిటిసి మాజీ సర్పంచ్ పోలీస్ సిబ్బంది పోలీస్ కళా బృందం సభ్యులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులపైన బిఆర్ఎస్ నాయకులది మోసలి కన్నీరు

### సారంగాపూర్,బీర్‌పూర్ ఉమ్మడి మండల ప్రదాన అధ్యక్షులు గుడిసె జితేందర్ యాదవ్

భీర్‌పూర్,ప్రభాతవార్త :



రైతులపైన బిఆర్ఎస్ నాయకులు మోసలి కన్నీరు కారుస్తున్నారని సారంగాపూర్, బీర్‌పూర్ ఉమ్మడి మండల ప్రచార అధ్యక్షులు గుడిసె జితేందర్ యాదవ్ అన్నారు.మండలంలోని పలు గ్రామాల్లో వడ్లబిట్లను సందర్శించిన సందర్బంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ రైతుల కోసం ఆలోచించిన పాపన పోలేదన్నారు.బిఆర్ఎస్ వారు రైతుల కోసం దీక్ష చేస్తున్నది రైతులపై మొసలి కన్నీరు అన్నారు.రైతులపై వారికి కపట ప్రేమ తప్ప మరేమి లేదు అన్నారు.10 సంవత్సరాలు పరిపాలన చేసినా కెసిఆర్ వరి వేస్తే ఉరి అని అన్నారన్నారు.గతలో అకాల వర్షాల వలన నష్టపోయిన రైతులకు 10 వేల నష్టపరిహారం ఇస్తానని అన్నారని గుర్తు చేశారు.రైతుల ఇబ్బంది పడితే పట్టించుకోలేనివారు అదికారం పోయాక రైతులకోసం మాట్లాడడంలో ఆంతర్యం ఏమిటని అన్నారు.అన్ని మండలంలోని వరి దాన్యాన్ని సాధ్యమైన తొందరగా తరలించడానికి ప్రతిరోజు వచ్చే లారీల సంఖ్యను పెంచడం కోసం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,వడ్ల సెంటర్ ఇంచార్జీలతో మాట్లాడనని తెలియజేశారు.

## నిరుపేద వైద్యానికి ప్రభుత్వ విప్ సాయం రూ.10 వేలు

ధర్మపురి,ప్రభాతవార్త :

ధర్మపురి మండలంలోని ఎస్సీ కాలనీకి చెందిన పులి సృజన్‌కు వైద్య ఖర్చుల కోసం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రూ.10 వేలు సాయం అందించారు.కాలుకు గాయం కావడంతో సృజన్ కొన్ని రోజుల నుండి ఇబ్బందులు పడుతూ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకుంటున్నాడు.ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండడంతో విషయం తెలుసుకున్న లక్ష్మణ్ కుమార్ రూ.10 వేలు సాయం అందించగా,అట్టి విరాళాన్ని కాంగ్రెస్‌పార్టీ నాయకులు సదరు బాధితుడికి అందించారు.

## డిప్యూటీ తహశీల్దార్ వడ్ల బీట్ల సందర్శన

### త్వరగా తరలించాలని అధికారులకు ఆదేశాలు

భీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో తహశీల్దార్ నరేష్ ఆదేశాల మేరకు డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ మండలంలోని పలు గ్రామాల్లో వరి బీట్లను సందర్శించారు.వడ్ల బీట్లలో గల పరిస్థితులను రైతులతో చర్చించి తెలుసుకున్నారు.సాధ్యమైనంత తొందరగా వరిదాన్యాన్ని తూకం వేసి దాన్యాన్ని మిల్లులకు తరలించాలని వడ్లు జోకడంలో ఎటువంటి పక్షపాత దోరణితో ఉండకుండా మ్యాచర్ వచ్చిన వడ్లు తక్షణమే తూకం వేయాలని రైతులతో సహకరించాలని వాతావరణం ప్రతికూల పరిస్థితుల్లో చాలా జాగ్రత్తగా ఉండాలని అధికారులకు బీటు ఇంచార్జీ లకు పలు సూచనలు తెలియజేసి ఆదేశాలు ఇచ్చారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి జయంతి రోజు స్థంభోద్భవ పూజ

భీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూ ర్ మండలంలోని అతి పెద్ద దేవాలయం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి జయంతి పురస్క రించుకొని తేది 25 మే 2024 బుధవారం రోజున జయంతి జరుగనుందని బుధవారం ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకం అలంకరణ తీర్థ ప్రసాద వితరణ చేసి అలాగే సాయంత్రం స్వామివారి జన్మదిన సందర్బంగా ప్రతి సంవత్సరం ఒకసారి జరిగే స్తంభోద్భవ పూజ కార్యక్రమం జరుగునని,ఈ కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ ప్రదాన అర్చకులు వొద్దిపర్తి సంతోష్ అచార్యాలు,చిన్న సంతోష్,ఆచార్యులు,మదుకుమార్ ఆచార్యులు,ఆలయ కార్య నిర్వాహక అధికారి సంకుటల శ్రీనివాస్,ఆలయ చైర్మన్ స్రామాట్ తెలిపారు.

## వైభవంగా నృసింహ స్వామికి అన్నకూటోత్సవం

ధర్మపురి,ప్రభాతవార్త :



నృసింహ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహ స్వామి ఆలయంలో సోమవారం స్వామివారికి అన్న కూటోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.ఉదయం వేళలో అర్చకులు వేద పండితులు స్వామివారికి శ్రీ సూక్తం,పురుష సూక్తం,సహస్ర మార్చన, పంచోపనిషత్ లతో రుద్రాభిషేకం తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా స్వామివారికి వివిధ రకాల వంటకాలతో పాటు పండ్లతో మహా నివేదన కార్యక్రమాన్ని నిర్వహించారు.తదుపరి సప్తహారతుల పూజ నిర్వహించగా స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలో పాల్గొన్నారు. దేవస్థానం ఈవో శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిదులు,దేవస్థానం అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ, బీకాం, బీఎసీ ్స సైన్స్ విభాగాల్లో, బీఏ ఉర్దూమీడియంలో విభాగంలో మొత్తం 360సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ దోస్ట్ వెబ్‌సైట్ ద్వారా డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభమైయ్యాయని ప్రిన్సిపాల్ వాసవీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటి విడతలో రూ. 2వందలు, రెండో, మూడు విడుతలో రూ.4వందలు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకొని మొదటి ప్రాధాన్యతగా కళాశాల ఎంపిక చేసుకొని అడ్మిషన్ పొందవచ్చుని, మొదటి విడుత ఈ నెల 6నుండి 29వరకు కొనసాగుతుందన్నారు. ఇతర వివరాలకై 8341208221, 8500093263 నెంబర్‌లకు ఫోన్‌లో సంప్రదించవచ్చున్నారు.

# ప్రతిభ పురస్కార్ అవార్డుల ప్రధానం



**మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:** పట్టణంలోని వాసవీ గార్డెన్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతి, ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం పరీక్షల్లో ఉత్తమ విద్యార్థులను ఎంపిక చేసి ప్రతిభ పురస్కార్ అవార్డులను సోమవారం ప్రధానం చేశారు. ఉత్తమ విద్యార్థులు అయిన 40 మందిని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి మైలారపు లింబాద్రి, పట్టణ అధ్యక్షుడు మైలారపు రాంబాబు ప్రతిభా పురస్కార్ అవార్డులను ప్రధానం చేసి శాలువాలతో సన్మానించారు. అనంతరం మెడల్స్, ప్రశంస పత్రాలతు అందించారు. పేద కుటుంబాలకు చెందిన ఆర్యవైశ్య విద్యార్థిని విద్యార్థుల చదువు కోసం ఎల్ల వేళలా నిరంతరం అండగా నిలుస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రవి, కోశాధికారి దొంతుల లక్ష్మీనారాయణ, సంయుక్త కార్యదర్శి కొత్త నవీన్, వాసవీ గార్డెన్ అధ్యఓఉలు కోట కిరణ్‌కుమార్, వాసవీ విద్యా కమిటీ అధ్యక్షులు పడిగెల శ్రీనివాస్, దేవాలయం అధ్యక్షులు చాడ సురేష్, సేవాదళ్ దొంతుల సంతోష్, యువజన సంఘం అధ్యక్షులు చకినం కేదర్నాత్, సాంస్కృతిక కమిటీ అద్యక్షులు చింతల కుమార్, పుల్లూరు నవీన్, శివరాత్రి నందయ్య, దేవరఘుశెట్టి మహేష్, మహాజన్ శిరీష, మైలారపు లక్ష్మీ, మైలారం సంతోషిని తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగాన్ని ఆదుకొని, ఇచ్చిన హామీలను నేరవేర్చాలి

## తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన బీజేపీ నాయకులు



**చిగురుమామిడి, ప్రభాతవార్త** ఎన్నికల సమయంలో రైతాంగానికి ఇచ్చిన హామీలను కాంగ్రేస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని, అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులు గడుస్తున్న ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని, గద్దెనెక్కే నెపంతో మాయ మాటలు చెప్పిందని, ఇప్పుడు కాలయాపన చేస్తూ వినోదం చూస్తుందని బీజేపీ మండల అధ్యక్షుడు పైడిపెల్లి శ్రీనివాస్ ఆరోపించారు. చిగురు మామిడి మండలంలోని రైతుల సమస్యలు వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని కోరుతూ సోమవారం రోజున తహశీల్దార్ ఇప్ప నరేందర్ గారికి బీజేపీ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు నత్త నడకన సాగుతున్నాయని, ప్రారంభంలో నెల రోజుల పాటు ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని, తాలు, తరుగు, తేమ పేరుతో క్వింటాలు ధాన్యానికి 5నుండి 10 కిలోల వరకు కోత పెడుతూ రైతుల కష్టాన్ని దోచుకుంటున్నారని అన్నారు. కొనుగోలు ముగిసిన రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, అకాల వర్షాలకు పంట నష్టం జరిగితే, క్షేత్రస్థాయిలో పరిశీలన జరగడం లేదని, పంటనష్ట పరిహారం ఇస్తామని ప్రకటించి, నేటి వరకు కూడా పరిహారం అందలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ తరుణంలో రైతన్నలకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని, రైతులను అన్ని విధాల ప్రభుత్వం ఆదుకోవాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు బీజేపీ చేపడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు కంది శంకర్, బీజేవైఎం నియోజకవర్గ కన్వీనర్ జేరిపోతుల శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు అచ్చ రవీందర్, నాయకులు జంగ శ్రీనివాస్‌రెడ్డి, గంద్రత్ రామన్న, గందె చిరంజీవి, నిమ్మ రమాకాంత్, ఆరెల్ల శ్రీనివాస్, శ్యామకూర చంద్రశేఖర్, నరేందర్‌రెడ్డి, అనిల్, సాయి పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పోస్టల్ బ్యాలెట్ కోసం ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం ప్రారంభం

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:** ఎంఎల్సీ ఎన్నికలు విధులు నిర్వహించే ఉద్యోగ పట్టభద్రులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాస్ బాషా షేక్ అన్నారు. సోమవారం వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉమ్మడి జిల్లా పట్టభద్రుల ఎంఎల్సీ ఉప ఎన్నికల నిర్వహనలో భాగంగా జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాస్ బాషా షేక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ.. ఎంఎల్సీ ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు తమ ఓటు హక్కును



బాధ్యతగా ఈ ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం ద్వారా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ మేరకు ఎన్నికల విధులు నిర్వహించే పట్టభద్రుల ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ కోసం ఫార్మ్ -12 ద్వారా ఎన్నికల విధుల ఉత్తర్వుల కాపీతో పాటుగా ఎపిక్ కార్డ్ జిరాక్స్‌ను జత చేసి ఈనెల 25వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపరింట ెండెంట్ శ్రీనివాస్, సంబంధిత ఎన్నికల విభాగం అధికారులు శంకర్,సిబ్బంది పాల్గొన్నారు.

# జనగామ జిల్లకు చాకలి ఐలమ్మ పేరు పెట్టాలి

**పాలకుర్తి మే20, ప్రభాతవార్త :** పాలకుర్తి మండల కేంద్రంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం చారిత్రక నేపథ్యం ఉన్న జనగామ జిల్లాకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని తెలంగాణ రజక ఉత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి మధార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి రజక వృత్తిదారుల సంఘం మండల ఉపాధ్యక్షుడు గుమ్మడి రాజు పాపయ్య అధ్యక్షత వహించగా మధార్ పాల్గొని మాట్లాడుతూ .. జనగామ ప్రాంత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పుట్టినిల్లు అని అన్నారు. సాయుధ రైతాంగ పోరాటానికి ప్రాణాలు ఎదురొడ్డి పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చాకలి ఐలమ్మను గుర్తించి ఐలమ్మ జయంతిని, వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా జరపాలని తీర్మానం చేసిందన్నారు. ప్రభుత్వం పరిశీలించి ఐలమ్మ పేరు ప్రకటన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం నాయకులు చిట్యాల వెంకన్న, డా.లొంక మల్లేష్, గుమ్మడి రాజు కొమురయ్య, చిట్యాల మధు, చిట్యాల సంపత్, గుడికందుల రవి, ఏ.సత్తయ్య, జీ.భిక్షం, పీ.సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.




# మెట్‌పల్లి వార్త



## ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం కథలాపూర్ మండల అధ్యక్షులుగా పులి హరిప్రసాద్



**కథలాపూర్, ప్రభాతవార్త:** జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజాల శ్రీనివాస్ గౌడ్ మరియు జగిత్యాల జిల్లా అధ్యక్షులు బ్రహ్మాండబేరి నరేష్ గార్ల ఆదేశాల మేరకు బీసీ సంక్షేమ సంఘం కథలాపూర్ మండల అధ్యక్షునిగా పులి హరిప్రసాద్ గారిని నియమిస్తూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల వెంకటేశ్వర్లు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకంలో రాష్ట్ర కార్యదర్శి బొమ్మెళ శంకర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్ల వెంకటేశ్వర్లు, కోరుట్ల పట్టణ అధ్యక్షులు బాలె అజయ్, కోరుట్ల పట్టణ మహిళా అధ్యక్షురాలు జిల్ల మమత, ఉపాధ్యక్షులు బాలె మహేష్, జనరల్ సెక్రటరీ ఎడ్ల శ్రీశైలం, సభ్యులు కునరపు గణేష్, పెద్ది అనిల్, భార్గవ్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సుర్గి శ్రీనివాస్ గౌడ్‌కు సన్మానం

**మల్లాపూర్, ప్రభాతవార్త:**



మల్లాపూర్ మండల లయన్స్ క్లబ్ రీజినల్ సెక్రటరీ రుద్ర రాంప్రసాద్ ఆధ్వర్యంలో సుర్గి శ్రీనివాస్ గౌడ్‌ను సన్మానించారు. సోమవారం మండల కేంద్రంలో రాంప్రసాద్ మాట్లాడుతూ పేదలకు ఎళ్ళ వేళల ఎన్నో సేవా కార్యక్రమాలు అందిస్తున్న శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా శాలువతో సన్మానించినట్లు ఆయన పేర్కొన్నారు. మున్ముందు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ సంఘ కార్యక్రమాలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘ కార్యదర్శిగా సాదుల్ల అంజయ్య

**మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:** బీసీ సంక్షేమ సంఘం మెట్‌పల్లి డివిజన్ కార్యదర్శిగా సాదుల్ల అంజయ్యను నియమించినట్లు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లా వెంకటేశ్వర్లు నియామక పత్రాన్ని సోమవారం జారీ చేశారు. ఈ సందర్భంగా సాదుల్ల అంజయ్య మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజాల శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధ్యక్షులు బ్రహ్మాండబేరి నరేష్‌ల ఆదేశాల మేరకు మెట్‌పల్లి డివిజన్ కార్యదర్శిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ సంక్షేమం కొరకు పాటు పడుతానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొమ్మల శంకర్, మామిడాల శిరీష్కఉమార్, ఆవుల శ్రీకాంత్, మాచర్ల సదానందం, జిందం ప్రతాప్, బాలే అజయ్, సురేష్, మంచాల శివ, బాస నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తుంది

**చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు**

**కోనరావుపేటలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో క్రీడలు ప్రారంభం**

**ఆసక్తిగా పాల్గొన్న క్రీడాకారులు**

**కోనరావుపేట,ప్రభాతవార్త:**

క్రీడలు మానసికొల్లాసంతో పాటు వ్యక్తుల మధ్య స్నేహభావాన్ని పెంపొందిస్తాయని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్, కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించి, మాట్లాడారు. యువత సెల్ ఫోన్‌కు అలవాటు పడి, క్రీడలను మరిచిపోతున్నారని, క్రీడల పట్ల తిరిగి యువత ఆసక్తి కనబరిచేలా తమ కృషిగా ఈ పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా, మంచి అలవాట్లను అలవరుచుకోని, సమాజానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలన్నారు. ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోని, ఆదిశగా కష్టపడితేనే ఉన్నతమైనా స్థానాల్లో భవిష్యత్తులో నిలుస్తారని అన్నారు. సెల్‌ఫోన్ పక్కన పెట్టి, చదువు, ఆటల పట్ల ఆసక్తి పెడితేనే మంచి భవిష్యత్తు ఉంటోందన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలనీ, వాటికి అలవాటు పడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దన్నారను. యువత పట్ల తల్లిదండ్రులు సైతం ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు వారి కొడుకుల ప్రవర్తనను పరిశీలించాలన్నారు. ఈ పోటీల్లో మండలం నుంచి 16 పోటీలు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్సై అంజనేయులు, నాయకులు మందాల శ్రీనివాస్, బాలాజీ, రామచంద్రం, సురేష్, రమణరెడ్డి, రవీందర్‌రెడ్డి, తిరుపతి క్రీడాకారులు పాల్గొన్నారు.





# రాజన్న సిరిసిల్ల వార్త

**సిరిసిల్లాటౌన్, తంగెళ్లపల్లి, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, వీరన్నపల్లి, గంభీరావుపేట, రామగిరి**

# కాంగ్రెస్ హామీలన్నీ నేరవేర్చాలి

**తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన బీజేపీ నాయకులు**



**కోనరావుపేట,ప్రభాతవార్త:**

అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన కాంగ్రెస్ హామీలన్నీ వెంటనే నేరవేర్చాలని బీజేపీ పార్టీ మండలాధ్యక్షుడు రామచంద్రం డిమాండ్ చేశారు. సోమవారం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలంటూ ఆర్ఐకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కేవలం 50 శాతం మాత్రమే తూకాలు వేశారని అన్నారు. మిగితా ధాన్యంను వెంటనే తూకం వేయాలన్నారు. తూకం వేసిన ధాన్యం బస్తాలను మిల్లులకు తరలించాలన్నారు. రూ.2 లక్షల రుణమాఫీని ఎలాంటి షరతులు లేకుండా వెంటనే మంజూరు చేయాలన్నారు. ప్రతి క్వింటాళ్ పై రూ.500ల బోనస్ రైతుకు అందజేస్తామన్నారని, వెంటనే అమలు చేయాలన్నారు. గృహాలక్ష్మి ద్వారా నిరుపేదలకు ఇండ్లను మంజూరును వెంటనే అచరణలో పెట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నేరవేర్చే వరకు బీజేపీ పార్టీ ప్రజల పక్షాన ప్రభుత్వం పై పోరాటం చేస్తుందన్నారు. ఆయన వెంట జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షుడు మిర్యాల్‌కర్ బాలాజీ, నాయకులు సురేష్, వెంకటి, శ్రీనివాస్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, తిరుపతి, మోహన్, ఆయా గ్రామాల కార్యకర్తలు, నాయకులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

**బిజెపి మండల శాఖ అధ్యక్షుడు శ్రీధర్ రావు**



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**

రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బిజెపి మండల అధ్యక్షుడు శ్రీధర్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంకు వెళ్లి తహశీల్దార్‌కు మండల బిజెపి నేతలు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ రావు మాట్లాడుతూ రైతులకు ఇచ్చినటువంటి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తక్షణమే రెండు లక్షల రుణ మాఫీని అమలు చేయాలని పేర్కొన్నారు. రైతులకు క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని, తడిసిన ధాన్యాన్ని వెంటే కొనుగోలు చేయాలని తెలిపారు. తాలు, తరుగు లేకుండా ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించి, కౌలు రైతుకు 15వేల రూపాయల రైతు భరోసాను వెంటనే అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షుడు ఇటుకల మహేందర్, కాళీ చరణ్, ప్రశాంత్, నవీన్, శ్రీనివాస్, వినయ్ తదితరులున్నారు.

# ఇఎపి సెట్‌లో రాచర్ల విద్యార్థుల ర్యాంకుల ప్రభంజనం



**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.**

ఇంజనీరింగ్ అండ్ ఫార్మసీ ఎంట్రెన్స్ (ఇఎపిసెట్)లో ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల విద్యార్థులు ర్యాంకుల ప్రభంజనం సృష్టించారు. రాచర్ల జూనియర్ కళాశాల విద్యార్థులు తెలంగాణ ఇఎపిసెట్ ఫలితాలలో మంచి ర్యాంక్‌లు సాధించారు.

ఇంజనీరింగ్ విభాగంలో పి.మాధవ్ 12,718వ ర్యాంక్, బి.రాము 28,095వ ర్యాంక్, పి.ధనవర్ష 28,352వ ర్యాంక్, ఎం.వినయ్ 31,506వ ర్యాంక్ సాధించారు. అంతేగాకుండా 50వేల లోపు 10 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించారు. ఫార్మసీ విభాగంలో జె.సుప్రియ 13,478వ ర్యాంక్, బి.ఆకాష్ 14,125వ ర్యాంక్, బి.చందన 20,051వ ర్యాంక్, టి.అను 39,267వ ర్యాంక్ సాధించారు. 50వేల లోపు 8 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంఆ కళాశాల ప్రిన్సిపాల్ పి.శైలజ మాట్లాడుతూ ఫస్టియిర్ నుంచే పక్కా ప్రణాళికతో కోచింగ్ ఇవ్వడం వల్ల సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించామని తెలిపారు. ర్యాంక్‌లు సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అభినందించారు.

# జెఎన్‌టీయూలో ప్రశాంతంగా టెట్ పరీక్షలు



**రామగిరి-ప్రభాతవార్త**

మంథని జెఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో టీచర్స్ ఎలిజిబిలిటి టెస్ట్ పరీక్షలు సోమవారం నుండి ప్రారంభమయ్యాయి. రెండు సెషన్స్‌లో 200 మంది విద్యార్థులకు 155 మంది హాజరయ్యారు. ఉదయం 100 మందికి 84 మంది, సాయంత్రం 100 మందికి 71 మంది పరీక్ష వ్రాశారు. 45 మంది గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండ్ చెరుకు శ్రీదర్‌రెడ్డి తెలిపారు. ఉదయం పూట ఒక అభ్యర్థి ఆలస్యంగా రావడంతో పరీక్ష వ్రాయడానికి అనుమతి ఇవ్వలేదన్నారు. పరీక్ష జరుగుతున్న తీరును జిల్లా విద్యాధికారి మాధవి పరిశీలించారు. రామగిరి పోలీస్ బందోబస్తు నడుమ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. టెట్ పరీక్షలు జూన్2 వరకు జరుగుతాయని సూపరింటెండ్ తెలిపారు.

# డిగ్రీలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**

తంగళ్ళపల్లిలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళ ఫైన్ ఆర్ట్స్ కళాశాలలో ఫన్ ఆర్ట్స్ డిగ్రీలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.రజనీ తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి బిఎ హానర్స్ ఫ్యాషన్ డిజైన్, బిఎ హానర్స్ ఇంటీరియర్ డిజైన్, బిఎ హానర్స్ ఫొటోగ్రఫీ కోర్సులలో ప్రవేశాలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన గిరిజన, గిరిజనేతర విద్యార్థినీలు ఇంటర్, టెన్త్, కుల, ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికేట్స్‌తో ఈ నెల 30.05.2024 తేదీ లోపల కళాశాలయందు దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9502082958 నెంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

# రైతు భరసో వెంటనే అమలు చేయాలి

**వరి ధాన్యంపై బోనస్ అందించాలి**

**వానకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలి**

**బిజెపి పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో వడగండ్ల వానకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వారికి నష్ట పరిహారం అందించాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం సమీకృత కార్యాలయంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ బిజేపి పట్టణ శాఖ అధ్వర్యంలో రైతులకు నష్ట పరిహారం అందించాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ రైతులకు వంద రోజులలో 2లక్షల రుణమాఫీ అందిస్తామని ఇప్పటి వరకు అమలు చేయలేదని అన్నారు. రైతు భరోసాకు ఎకరాకు 15000 ఇస్తామని ఇవ్వలేదని అన్నారు. ఐకపి సెంటర్ల లో తరుగు తీయకుండా కొనుగోలు చేయాలని అన్నారు. పసలు భీమాను అమలు అయ్యేటట్లు చేయాలని అన్నారు. ఎండిపోతున్న పంటలకు సాగు నీరు అందించాలన్నారు. రైతులకు సబ్సిడిపై విత్తనాలను అందిచాలని అన్నారు. మామిడి రైతులకు లక్ష రుపాయాల చొప్పున నష్టపరిహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకట్శేర్ రెడ్డి, పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఆడెపు రవీందర్, కొండ నరేష్, బర్కం నవీన్ యాదవ్, సుంకరి బాలకిషన్, వెంకటేశ్వర్లు, గుండెల్లి వేణు, విజయ్, రాజు, అంజన్న, శ్రీనివాస్, అర్జున్, సత్యం, సురేష్, విశ్వనాథుల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ లక్ష్మి వెంకటేశ్వర కళ్యాణం

**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** మెట్‌పల్లి మండలం జగ్గాసాగర్ గ్రామంలో కొండస్వామి ఆలయంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం రెండవ రోజు స్వామి వారి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు శ్రీచక్రపాణి మాధవచార్యులు ఆధ్వర్యంలో ఉదయం సుప్రభాత సేవ, శ్రీవారి అభిషేకం, ధ్వాజపాఠదిశం, ధ్వజారోహనం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గ్రామ పంచాయితీ నుండి పుస్తె, మట్టెలు గ్రామ ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆలయం వరకు మేళాతాళాల మధ్య ఎదురుకోలు కార్యక్రమం చేపట్టారు. అనంతరం స్వామి వారి కళ్యాణ సన్నిధిలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య కన్నుల పండువగా జరిపారు. భక్తులకు అన్నదానం కార్యక్రమం, సంతానం కొరకు దంపతులకు గరుడ ప్రసాదాన్ని వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.



# రైతాంగాన్ని ఆదుకోవాలని బిజెపి నేతల డిమాండ్

**- తహశీల్దార్ కు వినతి**



**హుజురాబాద్ (జమ్మికుంట) ఆర్సీ, ప్రభాత వార్త:** అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, వంద రోజుల గడువు ముగిసిందని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం హుజురాబాద్ మండల కేంద్రంలో అత్యవసర సమావేశం అయిన బిజెపి నేతలు హుజురాబాద్ తహశీల్ధార్ విజయ్ కుమార్ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బిజెపి మాట్లాడుతూ... గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు తోడు ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్య ధోరణి మా ప్రాంతంలోని రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని, బిజెపి జిల్లా నాయకత్వం పిలుపు మేరకు రైతుల ఇబ్బందులను తెలుసుకోవడానికి రెండు రోజులుగా వడ్ల కల్లాల సందర్శనకు వెళ్ళామని, రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా చూశామని, వడ్లకొనుగోలు ప్రక్రియ ఆలస్యం చేస్తుండడంతో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు నిద్రాహారాలు మాని కొన్ని రోజులుగా పడిగాపులు కాస్తున్నారని, దీనికి తోడు అకాల వర్షాల నుంచి కాపాడేందుకు సరిపడ టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచడంలో ప్రభుత్వం విఫలమైందని, దీంతో పదే పదే తడుస్తున్న ధాన్యాన్ని తిరిగి అరబెట్టేందుకు రైతులు తిండితిప్పలు మాని అష్టకష్టాలు పడుతున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద వడ్లు తడవకుండా కనీస సౌకర్యాలు కల్పించకపోవడం శోచనీయమని, అయినా ఇబ్బందులను అధిగమిస్తూ అన్నదాతలు వడ్లను ఆరబెట్టినప్పటికి సకాలంలో వాటిని కొని వారికి విముక్తి కలిగించే నాథుడే కరువయ్యారని వాపోయ్యారు. తాలు, తరుగు, తేమతో సంబంధం లేకుండా కనీస మద్ధతు ధర చెల్లించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించినప్పటికి క్షేత్రస్థాయిలో ఆదేశాలకు అనుగుణంగా జరుగుతున్న దాఖలలే లేకపోవడం విచారకరమని అన్నారు. తాలు, తరుగు, తేమ పేరుతో క్వింటాళ్ కు 5 నుండి 10 కిలోల కోత పెడుతూ రైతుల కష్టాన్ని దోచుకుంటున్నారని, ఇచ్చిన హామీ ప్రకారం కనీస మద్ధతు ధర కూడా ఇవ్వకుండా క్వింటాల్ కు రూ. 200 నుండి రూ. 500 వరకు రైతులు నష్టపోతున్నారని అన్నారు. కాగా క్షేత్రస్థాయి పరిస్థితులను గమనిస్తే సిఎం ఆదేశాలు ప్రకటనలకే పరిమితమయ్యారని తెలిసిపోయింది. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అవుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం పేపర్ పై రాసిచ్చిన హామీలను పట్టించుకున్న పాపాన పేలేదని, కాంగ్రెస్ గెలిచాక కల్లాలకు రెండో పంట వచ్చినా క్వింటాళ్ కు రూ. 500 బోనస్ హామీకి దిక్కులేదని, బోనస్ ఇవ్వకపోగా సన్న వడ్లకే రూ. 500 బోనస్ ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు ఇటీవల వార్తలు రావడం, దొడ్డు రకం వడ్లనే పండించిన అత్యధిక శాతం రైతులను మరింత ఆందోళనకు గురిచేస్తోందని అన్నారు. కొనుగోలు చేసిన వడ్లకు సైతం సకాలంలో డబ్బులు చెల్లించకపోవడంతో రైతులు చేసిన అప్పులు తీర్చలేక ఇబ్బంది పడుతున్నారని, వెంటనే డబ్బులు చెల్లించాలని కోరారు. మరో ముఖ్యమైన అంశం... యాసంగిలో అకాల వర్షాలకు మన ప్రాంతంలో పెద్ద ఎత్తున పంట నష్టం జరిగిన విషయం మీకు తెలిసిందే. మా క్షేత్రస్థాయి పర్యటనలో రైతులతో మాట్లాడుతున్నప్పుడు వరి, మొక్కజొన్న, మామిడి పంట నష్టం జరిగినట్లు మా దృష్టికి వచ్చిందని, నష్టపోయిన రైతులకు తక్షణమే రూ. 10వేల నష్టపరిహారం అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికి నేటికి పరిహారం అందలేదని, ఒక్కో రైతు సగటున ఎకరానికి రూ. 20వేల పెట్టుబడి పెట్టారని, కౌలు రైతుల పై అదనంగా మరో రూ. 10వేల భారం పడిందని, వీరందరికి కనీసం పంటల భీమా పథకాన్ని కూడా వర్తింపజేయడం లేదని, ప్రభుత్వ సాయం అందక చేసిన అప్పులు తీరక జిల్లా రైతాంగం దిక్కుతోచని స్థితిలో ఉందని, వారి దుస్థితిని సహృదయంతో అర్థం చేసుకొని యుద్ధ ప్రాతిపదికన నష్టపరిహారం అందించాలని బిజెపి పక్షాన కోరుతున్నామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోగా ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా రైతు భరోసా కింద రైతులు, కౌలు రైతులకు ఒక్కో ఎకరాకు రూ. 15వేలు, రైతు కూలీలకు రూ. 12వేలు చెల్లిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి సుమారు 6 నెలలు అయినా రైతు భరోసా కింద రైతుకు సాయం అందలేదని అన్నారు. రూ. 2 లక్షల రుణమాఫీ కాలేదని, పండించిన పంటకు డబ్బులు రాక ప్రభుత్వం నుండి సాయం అందక చేసిన అప్పులు తీరక, రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, దీనికి తోడు వానాకాలం సీజన్ ప్రారంభం కాబోతుందని, వ్యవసాయానికి పెట్టుబడి లేక, బ్యాంకుల నుండి కొత్త అప్పులు పుట్టక రైతులు మానసిక క్షోభ అనుభవిస్తున్నారని అన్నారు. ఈ తరుణంలో రైతన్నకు అండగా ఉంటూ అన్ని విధాలా ఆదుకోవాలని బిజెపి పక్షాన కోరుతున్నామని అన్నారు. లేని పక్షంలో రైతులకు అండగా నిలబడి, వారి పక్షాన పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని బిజెపి జిల్లా శాఖ పక్షాన హెచ్చరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, మండల అధ్యక్షులు రాముల కుమార్, బిజెపి జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్, జిల్లా అధికార ప్రతినిధి జెల్ల సుధాకర్, ప్రధాన కార్యదర్శులు కొండాల్ రెడ్డి, వోడ్నాల విజయ్, పట్టణ ప్రధాన కార్యదర్శి తూర్పాటి రాజు, సీనియర్ నాయకులు రావుల భాస్కర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు రవీందర్, శ్రీనివాస్, కార్యదర్శి పంజాల లక్ష్మి, యువ మోర్చా అధ్యక్షులు చైతన్య రెడ్డి, దేవా గౌడ, కౌన్సిలర్ నల్ల సుమన్, పట్టణ ఉపాధ్యక్షులు యాళ్ళ సంజీవ రెడ్డి, తిప్పబత్తిని రాజు, ఎస్‌సి మోర్చా అధ్యక్షులు బొరగాల సారయ్య, ఓబిసి మోర్చా అధ్యక్షులు గంట సంపత్, బూత్ అధ్యక్షులు ఆవుల సదయ్య, మధిర రమేష్, చత్తర్ సింగ్ పాల్గొన్నారు.

# మిషన్ లైఫ్‌స్టైల్, ఎన్విరాన్మెంట్‌పై అవగాహన

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయం ఆవరణలో మిషన్ లైఫ్ స్టైల్‌పై ఉద్యోగులకు అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ఏరియా జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్థిరమైన ఆహార వ్యవస్థలను అనుసరించాలని, శక్తిని కాపాడు, నీటిని పొదు చేయి, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు నో చెప్పండి, చెత్తను తగ్గించండి, ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవాటు చేసుకోవాలని మిషన్ లైఫ్ థీమ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మిషన్ లైఫ్ ఎన్విరాన్‌మెంట్‌పై 7 అంశాలతో రూపొందించిన గోడప్రతిని వారు విడుదల చేసి ఉద్యోగులచే పర్యావరణ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి ప్రతినిధి శ్యాంసన్, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షులు, ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఎస్ఓటూజిఎం ఎన్.వెంకటేశ్వర్ రావు, ఏరియా రక్షణాధికారి బచ్చ రవీందర్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, పర్యావరణ అధికారి సురేష్‌బాబు, ఏరియాసెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, జిఎం ఆఫీస్ ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఏఎల్‌పి గనిని సందర్శించిన సేఫ్టీ జీఎం

**- కె గురువయ్య**



**రామగిరి-ప్రభాతవార్త:** సింగరేణి కార్పొరేట్ సేఫ్టీ జనరల్ మేనేజర్ కె గురువయ్య సోమవారం ఏఎల్‌పి గనిని సందర్శించారు.ఏపిఏ జీఎం కె వెంకటేశ్వర్లు,ఆర్జీ3 రీజియన్ సేఫ్టీ జిఎం కె హెచ్ ఎన్ గుప్తా లతో పాటు సంబందిత అధికారులతో జరిగిన సమావేశంలో లాంగ్‌వాల్,బోల్టర్ మైనింగ్ పనితీరుపై చర్చించారు.అనంతరం 3సీమ్ పంచ్ ఎంట్రీ పనులను పరిశీలించి భద్రత పరంగా తీసుకోవల్సిన చర్యలపై పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుక్షణం, భద్రతతో విధులు నిర్వహించాలని,నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలని అందుకు కావలిసిన ప్రణాళికలను చేపట్టి తగు చర్యలను తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీతారామం, సత్యనారాయణ, వెంకట రమణ,కె రాజేందర్, రఘురాం, జనార్ధన్ లతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జులై 3 నుంచి 12 వరకు ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అగ్నివీర్ వాయు రిక్రూట్‌మెంట ర్యాలీ

**- జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జులై 3 నుంచి 12 వరకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అగ్నివీర్ వాయు రిక్రూట్‌మెంట్ ర్యాలీ 3ఎఎస్‌సి ఎయిర్ ఫోర్స్ సంస్థ కాన్పూర్, 7ఎఎస్‌పి 1 కబ్బన్ రోడ్ బెంగుళూర్ (కర్ణాటక)లో పాల్గొనడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు 22 మే 2024 ఉదయం 11గంటల నుంచి 05 జూన్ రాత్రి 11గంటల వరకు వెబ్ పోర్టల్‌లో హెచ్‌టిటిపిఎస్: //అగ్నిపత్‌వాయు. సిడిఎసి.ఇన్‌లో రిక్రూట్‌మెంట్ ర్యాలీలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రిక్రూట్‌మెంట్ ర్యాలీకి సంబంధించి పూర్తి వివరాల కోసం హెచ్‌టిటిపిఎస్:// అగ్నిపత్‌వాయు.సిడిఎసి.ఇన్ వెబ్‌సైట్‌ను సందర్శించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో కోరారు.

## 21న జిల్లా ప్రజా పరిషత్ స్థాయి కమిటీ సమావేశాలు


**- జడ్పి సిఇఓ నరేందర్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మే 21న జిల్లా ప్రజా పరిషత్ స్థాయి కమిటీ సమావేశాలు ఉదయం 10.30గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు జడ్పి సిఇఓ కె.నరేందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి సంబంధిత శాఖల జిల్లా అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని జడ్పి సిఈఓ ఆ ప్రకటనలో కోరారు.

# గల్ఫ్ బాధితులకు అండగా ఉంటాం

**- వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**మేడిపల్లి, ప్రభాతవార్త:** గత శాసన సభ ఎన్నికలలో వేములవాడ నియోజకవర్గ గల్ఫ్ కుటుంబాల ఓట్లే నా గెలుపులో కీలక పాత్ర పోషించాయని గల్ఫ్ బిడ్డలకు అండగా ఉంటానని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. దుబాయ్‌లో వున్న బిడ్డలకు కృతజ్ఞతలు తెల్పుతూ వారి కష్టాలు తెలుసుకొని వారికి సహాయం చేస్తానని పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంత కార్మికులు ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో తిరుగుతూ వారి కష్టాసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జీడబ్ల్యూఏసీ అధ్యక్షులు రవి, ఉపాధ్యక్షులు కోరెపు మల్లేష్, బొల్లి కుమార్, మోతె బాబు, బుక నరేష్, ఆకుల గగన్, మేడిపల్లి మండలం వెంకట్రావుపేటకు చెందిన శేఖర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల సమస్యలపై గళ మెత్తిన బీజేపీ

- జిల్లా కలెక్టర్, ఎమ్మార్వోలకు వినతి పత్రాల సమర్పణ
- పంట కొనుగోలులో ముఖ్యమంత్రి ఆదేశాలే క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు
- రైతుల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ విఫలం



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రైతులకు ఇచ్చిన హామీలన్ని నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ బీజేపీ జిల్లా శాఖ గళ మెత్తింది. జిల్లా వ్యాప్తంగా వరుసగా గత రెండు రోజులుగా వడ్ల కల్లాల పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టి ప్రభుత్వానికి అధికారులకు పత్రికా సమావేశాల రైతాంగ సమస్యలను విన్నవించారు. సోమవారం జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో బీజేపీ మండల అధ్యక్షులు ఎమ్మార్వోలకు, జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు కలెక్టర్‌కు వినతిపత్రాలు సమర్పించారు. కరీంనగర్‌లో జిల్లా కలెక్టర్ వినతిపత్రం సమర్పించిన అనంతరం మాజీ శాసనసభ్యురాలు బొడిగె శోభ, జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడారు. కరీంనగర్ జిల్లాలో అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వడ్ల కొనుగోలు కేంద్రాలలో తూకంలో మోసాలకు పాల్పడ్డారనీ, దీనిపై సమగ్ర విచారణ జరపాలన్నారు. వర్షాలకు తడిచిన పంట ఎలాంటి కండిషన్‌లో ఉన్న పూర్తి మద్దతు ధరతో కొనుగోలు చేయాలని, కొనుగోళ్ల విషయంలో తాలు, తరుగు, తేమ పేరిట రైతాంగాన్ని ఇబ్బంది పెట్టొద్దన్నారు. తడిసిన పంట కొనుగోళ్ల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలే క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదన్నారు. ప్రధానంగా ఎన్నికల మేనిఫెస్టో, ఆరుగ్యారెంటులో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన విధంగా క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లించాలని, ప్రస్తుతం కొనుగోలు చేసిన పంటకు సైతం బోనస్ మొత్తాన్ని రైతుల అకౌంట్‌లో జమ చేయాలన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీతో పాటు హామీ ప్రకారం, ప్రస్తుత కాలానికి రైతు భరోసా కింద రైతులకు, కౌలు రైతులకు రూ.15వేలు, రైతు కూలీలకు రూ.12వేలు వెంటనే అందించాలనీ డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాలను అరికట్టాలని, రాబోయే వర్షాకాలంని దృష్టిలో ఉంచుకొని ఈ సీజన్‌లో పంట పొలాలకు అవసరమైన సాగునీటిని అందించడానికి తగిన చర్యలు చేపట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతుల సమస్యల పరిష్కారం కొరకు చర్యలు చేపట్టాలని బీజేపీ జిల్లా పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భాస సత్యనారాయణ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, మేకల ప్రభాకర్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు మాడ వెంకటరెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్‌రావు, జిల్లా అధికార ప్రతినిధులు బొంతల కళ్యాణ్ చంద్ర, గాజే రమేష్, జానపట్ల స్వామి, ఎడమ సత్యనారాయణ, సుధాకర్ పటేల్, మీడియా కన్వీనర్ కటకం లోకేష్, బండ రమణారెడ్డి, రాగి సత్యనారాయణ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్ళను వేగం చేయండి

మొదటి పేజి తరువాయి..

కరీంనగర్ జగిత్యాల, సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల వారీగా వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. దీంతోపాటు ఇంకా ఎంత ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రావాల్సి ఉంది.. ఎన్ని కేంద్రాల్లో కొనుగోళ్ళు పూర్తయ్యాయి, 100 శాతం ఎప్పటివరకు పూర్తి చేస్తారు.. రైతులకు తొందరగా డబ్బులు అందుతున్నాయా.. ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా.. అని జిల్లాల వారీగా రివ్యూ చేశారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ ఆర్వీ కర్ణన్ మాట్లాడుతూ.. వర్షం వల్ల మొలకెత్తిన, తడిసిన ధాన్యంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అలాంటి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని పేర్కొన్నారు. ఈ ధాన్యాన్ని బాయిల్డ్ రైస్‌కు ఉపయోగించేలా చూడాలని తెలిపారు. ఈ మేరకు రైస్ మిల్లర్లకు ఆదేశాలు ఇవ్వాలని పేర్కొన్నారు. ఎక్కడ రైతులు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ నెలాఖరు వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 100 శాతం వరి ధాన్యం కొనుగోళ్ళు పూర్తి కావాలని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేస్తూ ధాన్యం అమ్మిన రైతులకు సత్వరమే డబ్బులు అందేలా చూడాలని తెలిపారు. అలాగే ప్రభుత్వం నిర్దేశించిన కష్టం మిల్లింగ్ రైస్ డెలివరీ తొందరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రక్రియ దాదాపు 100 శాతం పూర్తయ్యేలా అదనపు కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేపట్టాలని, ఎవరు ఇబ్బందులు పడకుండా చూడాలని సూచించారు. ఏమైనా సమస్యలు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కరీంగనర్, పెద్దపెల్లి, జగిత్యాల, సిరిసిల్ల అదనపు కలెక్టర్లు లక్ష్మి కిరణ్, శ్యాంప్రసాద్ లాల్, రాంబాబు, భీమా నాయక్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రజినీకాంత్, మార్కెటింగ్ అధికారి పద్మావతి, డీఆర్డీఓ శ్రీధర్, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ వార్త

## ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలి

- జిల్లా స్పెషల్ ఆఫీసర్ ఆర్వీ కర్ణన్

**కరీంనగర్,ప్రభాతవార్త:** వరి ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే మిల్లులకు తరలించాలని రాష్ట్ర కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ డైరెక్టర్, జిల్లా స్పెషల్ ఆఫీసర్ ఆర్వీ కర్ణన్ సూచించారు. సోమవారం సాయంత్రం తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా స్పెషల్ ఆఫీసర్ ఆర్వీ కర్ణన్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి పరిశీలించారు. ఆయా కేంద్రాల నిర్వాహకులతో స్పెషల్ ఆఫీసర్ మాట్లాడారు. ఇప్పటివరకు ఎన్ని క్వింటాల్ల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇంకెంత ధాన్యం రానున్నది. రైతులందరికీ డబ్బులు జమ అయ్యాయా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. దీంతో పాటు వరి ధాన్యం తేమశాతాన్ని పరిశీలించారు. అనంతరం ఆర్వీ కర్ణన్ మాట్లాడుతూ.. వెంట వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ మిల్లులకు తరలించాలని పేర్కొన్నారు. గన్ని బ్యాగులను కూడా కొరత లేకుండా అందుబాటులో ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులకు అండగా ఉండాలని పేర్కొన్నారు. రైతులు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్వీ కర్ణన్ రైతులతోనూ మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రజినీకాంత్, తిమ్మాపూర్ తహసిల్దార్ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఐఐటీ-జెఈఈ బి.ఆర్క్, బి.ప్లానింగ్ ఫలితాలలో

## అల్ఫోర్స్‌కు అద్భుత ర్యాంకులు





**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** సోమవారం ప్రకటించిన ఐఐటీ - జెఈఈ - 2024 బి.ఆర్క్, బి.ప్లానింగ్ ఫలితాలలో అల్ఫోర్స్ విద్యార్థులు వివిధ క్యాటగిరీలలో జాతీయస్థాయి అత్యుత్తమ ర్యాంకులు సాధించారని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. వారిలో గుగులోత్ 403వ ర్యాంకు, బి.ప్లానింగ్‌లో 375వ ర్యాంకు సాధించడాని, బీ.ఆర్క్‌లో కె.హర్షిత రెడ్డి 535, వై.శివమణి 936, ఏ.మౌనిక 1239, టి.పూజిత 1359, బి.యోషిత 2096, సి.అర్షిత 2439, ఎస్.సాయిప్రసన్న 2511, ఆర్.మణిశ్రీ 3516వ ర్యాంకు సాధించగా కె.శ్రేష్ట బి.ఆర్క్‌లో 4292 ర్యాంకు, బి.ప్లానింగ్‌లో 2498వ ర్యాంకు సాధించారని తెలిపారు. పోటీ పరీక్షలలో అల్ఫోర్స్ విద్యార్థులు అద్భుతంగా రాణిస్తున్నందుకు ఆయన హర్షం వ్యక్తం చేశారు. జాతీయస్థాయిలో అత్యున్నత ర్యాంకులు సాధించిన మా అల్ఫోర్స్ చిన్నారులను, వారి తల్లిదండ్రులను మన స్ఫూర్తిగా అభినందిస్తున్నానని, ఇంతటి ఘన విజయమునకు తోడ్పడిన మా అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

### ఘనంగా అచీవర్స్ హర్షితోత్సవం

## డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ఇన్స్టాలేషన్ కార్యక్రమం

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 137ఏ పదవ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ఇన్స్టాలేషన్ కార్యక్రమం కరీంనగర్ కోతి రాంపూర్‌లోని అచీవర్స్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఇందులో డిస్ట్రిక్ట్ గవర్నర్‌గా చెర్మాల వెంకటేశ్వర్లు ప్రమాణస్వీకారం చేశారు. మొదటి ఉప జిల్లా గవర్నర్‌గా చీకోటి శ్రీనివాస్ గాంధీ, రెండోవ ఉప జిల్లా గవర్నర్‌గా కొంజర్ల మహేష్, డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీగా ఎస్ఎల్వీఎంఎస్ ఎం.ప్రసాద్, తదితరులను ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ జిల్లా డిజిటల్ లోగోను గాలిపల్లి నాగేశ్వర్ ఆవిష్కరించారు. జిల్లా పిన్స్‌ను సిరిపురం నారాయణ రిలీజ్ చేశారు. మినీ డిస్ట్రిక్ట్ డైరెక్టర్‌ని ఇంజనీర్ ఈద కుమారస్వామి రిలీజ్ చేశారు. పిఎస్‌టీలచే పసుల సతీష్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం డిస్ట్రిక్ట్ 258, 137ఏలకు చెందిన ముప్పై క్లబ్‌ల ప్రెసిడెంట్, సెక్రటరీ, ట్రెజరర్, జెడ్‌సి, ఆర్‌సిలకు ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలు సత్యనారాయణ, సిద్ధుల బ్రహ్మానంద్, కొమురయ్య గౌడ్, పండుగ నాగరాజు, మాటేటి శ్రీనివాస్, దేవులపల్లి రేణుక, పుల్లల శ్యాం, పచుమట్ల రవీందర్, అనసూరి శ్రీనివాసాచారి, నాజియ, ఎన్.అఖిల పాల్గొన్నారు.



### ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే

## రైతులపై భాజపా మొసలి కన్నీరు

- తప్పుడు ప్రచారాలు చేస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదు
- సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ఎటువంటి కోతలు విధించకుండా ధాన్యం కొనుగోలు చేస్తుంటే ఉనికి చాటుకోవడానికి భాజపా నాయకులు డ్రామాలు చేస్తున్నారని సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ధ్వజమెత్తారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రెడ్డి స్పష్టంగా వర్షాకాలం పంట నుండి బోనస్ ఇస్తామని చెప్పినప్పటికీ భాజపా రాద్ధాంతం చేస్తుందని, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని అన్నారు. నల్లచెట్టాలు తీసుకువచ్చి రైతుల నడ్డి విరిచే ప్రయత్నం చేస్తే వాటిని రద్దు చేయాలని రైతులు ఉద్యమం చేస్తే రైతులను కార్లు, గుర్రాలతో తొక్కించిన భాజపా నాయకులకు రైతుల గురించి మాట్లాడే కనీస అర్హత లేదని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో శ్రవణ్ నాయక్, ఎండి.చాంద్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రవీందర్, ఎండి.చాంద్, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రవీందర్, షబానా మహమ్మద్, రమేషన, కాంతయ్య, సతీష్ రావు, దామోదర్, రమేష్ పాల్గొన్నారు.



## చట్టాలపై అవగాహన సదస్సు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జీ కే.వెంకటేశ్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని బేడ బుడగ జంగాల కాలనీలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. పాత ఇనుప సామాను రంగంలో పనిచేసే కార్మికులకు, వివిధ ప్రదేశాల్లో కూలి పనులు చేస్తున్న వారికి కార్మిక చట్టాలు వర్తిస్థాయి అని తెలిపారు. ఇలాంటి అసంఘటితరంగాలలో పనిచేసే కార్మికులు, కూలీలు తప్పనిసరిగా స్థానిక కార్మిక అధికారి కార్యాలయంలో లేబర్ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలని, కార్మిక కార్డు ఉండడం వల్ల కలిగే ప్రయోజనాలు, ప్రభుత్వం నుండి లభించే పథకాలకు అర్హులవుతారని తెలిపారు. అలాగే ఎలాంటి న్యాయపరమైన సహాయాన్ని అందించడానికై జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఏడ్ డిఫెనన్స కౌన్సిల్ తణుకు మహేష్, కార్మికులు, ఆశా వర్కర్లు, మహిళలు పాల్గొన్నారు.



# వస్తా కొండూరులో వరి ధాన్యాన్ని వేగవంతం చేయాల్సిందే

## సమస్యను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోరిన జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి

*గుండాల ప్రభాతవార్త:*

వస్తా కొండూరు గ్రామంలో పేరుకపోయిన దాన్ని రాశులను తక్షణమే కొనుగోలు చేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అన్నారు. సోమవారం అయిన గుండాల మండల వస్తా కొండూరు గ్రామంలోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రోజుల తరబడి ధాన్యం తూకాలకు నోచుకోకపోవడంతో ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ ధాన్యం మొలకెత్తే ప్రమాదం దాపురించిన తమ గోడు పట్టించుకునే నాధుడే కరవయ్యారని పలువురు రైతులు జిల్లా జడ్పీ చైర్మన్ ముందు కన్నీళ్లపర్వతం అయ్యారు. తక్షణమే స్పందించిన జడ్పీ చైర్మన్ వస్తా కొండూరు కొనుగోలు కేంద్రంలో చోటుచేసుకుంటున్న ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యంతో పాటు చోటు చేసుకుంటన్న అవకతవకలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్‌కు ఫోన్ ద్వారా కోరారు. ఈ గ్రామంలో సుమారుగా 30 లారీల ధాన్యం కొనుగోలు కేంద్రంలోకి తెచ్చి నెలల తరబడి తూకాల కోసం రైతులు పడిగాపులు కాస్తున్న పట్టించుకోవడం లేదంటూ జడ్పీ చైర్మన్ జిల్లా కలెక్టర్‌కు వివరించారు. దీనికి స్పందించిన కలెక్టర్ సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆరుగాలం చెమటోడ్చి పండించిన ధాన్యాన్ని సకాలంలో తూకాలు వేయడం ఒక ఎత్తు అయితే తూకం వేసిన ధాన్యాన్ని మిల్లులకు ఎగుమతి చేయలేక మరోవైపు అయితే పంపిన ధాన్యాన్ని దిగుమతి చేసుకోవడానికి మిల్లర్లు సవాలక్ష కొరివిలు పెడుతున్నారని పలు వురు రైతులు జడ్పీ చైర్మన్‌కు వివరించగా



సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. యాదాద్రి జిలాల్లోనే అత్యధికంగా గుండాల మండలంలోని వస్తా కొండూరు గ్రామంలో ధాన్యాన్ని తూకం వేయాల్సి న పరిస్థితి నెలకొన్న కొనుగోలు కేంద్రాల నిర్వహకులు పట్టించుకోవడం లేదంటూ ఆయనే ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో రాజకీయ పక్షపాతం చూపిస్తే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జడ్పీ చైర్మన్, జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి మందడి రామకృష్ణ రెడ్డి, మండల పరిషత్ వైస్ చైర్మన్ మహేశ్వరం మహేందర్ రెడ్డి, నాయకులు పిట్టల పూర్ణచందర్, శ్రీనివాస్ రెడ్డి, రాగం సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ కు బిజెపి నేతల వినతి పత్రం

*వీణవంక, ప్రభాత వార్త:*



వీణవంక మండల తహశీల్దార్ లక్ష్మణ్ కు మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఎకరాకు 15వేల రూపాయలు, రైతు కూలీలకు సంవత్సరానికి 12వేల రూపాయలు, కౌలు రైతులకు పరిహారంతో రెండు లక్షల రుణమాఫీని అమలు చేయాలని పలు డిమాండ్ల తో కూడిన వినతి పత్రాన్ని సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి సమ్మిరెడ్డి, బిజెపి నేతలు పెద్ది మల్లారెడ్డి, ఎనగంటి శ్రీనివాస్, రవీందర్, కుమార్, నాని, సునీల్, అశోక్, రాకేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో హరే కృష్ణ హరే రామ నామార్చన

## ప్రసాద దాతలు గట్టు సదానందం పద్మ దంపతులు

*రాజాపేట ప్రభాతవార్త:*





గీతా జయంతి ఉత్సవాలు జరిపిన ఏకైక మందిరం, కోరిన కోర్కెలు తీర్చే అతి పురాతన మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సోమవారం రాత్రి భజన, శతకోటి హరే రామ నామ జప యజ్ఞం కార్యక్రమంలో భాగంగా సామూహిక నామస్మరణ ఉత్సాహంగా సాగింది. సామూహికంగా అత్యంత భక్తీ శ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ యతివర భావానంద విశ్వనాధ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా అదరాసు పల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో భజన జరిగింది. గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు సోమయ్య, నంగునూరు రాజు, బుడమ సత్యనారాయణ, కాసోజు బ్రహ్మచారి, రావి శంకర్, నాల్ల శేఖర్ పద్మ, ఆడెపు శేఖర్, వినయ్, సాయికిరణ్, శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆయల(మఠం) అర్చక స్వాములు రామేశ్వర్ దాస్ మహంత్, కటకం లక్ష్మణ్, కటకం ప్రణవి, చిన్నం చంద్రశేఖర్, చామకూర అరుణ, అమృత, శ్రీవాణి మణెమ్మ, అబ్బోజు రాధమ్మ, ఊట్కూరు మాధవి, మెరుగు ఆనందం, భద్రయ్య, కౌశిక్, భూమిక, కనిఇష్క భోగ లత, నారిశక్తి మహిళలు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసే తీర్థప్రసాదాలను అందజేశారు. సిద్దిపేటకు చెందిన దాత గట్టు సదానందం పద్మావతి పుణ్య దంపతులు కిరణ్, స్వాతి కుటుంబ సభ్యులు ప్రసాద దాత ప్రసాదం అందజేశారు. అర్చకులు అష్టోత్తర పూజలు చేయగా ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు చెప్పారు. వచ్చేవారం ఎడ్ల బాలలక్ష్మి, డాక్టర్ పుసునాల శివహరి, రమణలు ప్రసాదం అందజేయనున్నట్లు ప్రకటించారు.

# కిషన్ రెడ్డిని కలిసిన కంతుల శంకర్

*ఆలేరు,ప్రభాతవార్త:*

కేంద్ర మంత్రి తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డిని ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కంతుల శంకర్ ఆదివారం నాంపల్లి హైదరాబాద్ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నహాక సమావేశం భాగంగా కిషన్ రెడ్డిని కలిశారు. ఈసం దర్భంగా ఆలేరు నియె ాజక ॅవర్గంలో ఎమ్మెల్సీ పట్టబ ్ద్రులు ఓటర్ల ప్రక్రియ వివరాలు అడిగి తెలుసుకుని బీజేపీ అభ్యర్థి గుజ్జల హేమేందర్ రెడ్డి పట్టా బద్రులంతా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి శాసన మండలికి పంపించేందుకు కృషి చేయాలని యువ మోర్చా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారని తెలిపారు.



# సుబ్బారి సత్తయ్య సేవలు చిరస్పర్నియం

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



గ్రామీణ జిల్లా అధ్యక్షుడు సుబ్బారు సత్తయ్య చేసిన సేవలు చిరస్పరణీయమని సుశ్రుత గ్రా మీణ వైద్యుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం చం దుపట్ల గ్రామానికి చెందిన ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మామ అగు సుబ్బరి సత్తయ్య దశ దిన కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, వైద్యుల సంఘం తుర్కపల్లి మండల అధ్యక్షుడు పెండెం రవి, ఉపాధ్యక్షుడు కసిరబోయిన బాలయ్య, తొమ్మేటి అప్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు మెటర్నరి ఆసుపత్రులలో నార్మల్ డెలివరీలు చేయాలి

## డిప్యూటీ డీఎంహెచ్ఓ యశోధ

*వలిగొండ ప్రభాతవార్త:*

జిల్లాలోని అన్ని ప్రైవేటు మెట్నరరీ ఆసుపత్రులలో మొదటి కాన్పులో తప్పని సరిగా నార్మల్ డెలవరీలు చేయాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ యశోద అన్నారు. డీఎంహెచ్ఓ ఆదేశానుసారం ప్రభుత్వ నిబంధనలను పాటించడానికి ఆసుపత్రులను తనిఖీ చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రైవేటు మెటర్నరి ఆసుపత్రులలో ముఖ్యంగా ఆపరేషన్‌లు చేయాలని, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి డబ్బులు గుంజుతున్నారని సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, ప్రైవేటు ఆసుపత్రులలో మొదటి కాన్పులో నార్మల్ డెలివరీ చెపట్టాలని, పేషంట్ యొక్క కేశీటు తప్పని సరిగా నమోదు చేయాలని, మొదటగా సొటీసులు జారీ చేయడం జరిగిందని, ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా



ఆసుపత్రులను సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరిక్షలు చేపట్టినట్లయితే డాక్టర్ రామకృష్ణ, ఎంసీఈ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుమన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో మూడవసారి అధికారంలోకి రానున్న మోడీ సర్కారు

## పెద్దపల్లిలో బిజెపి గెలుపు ఖాయం - బిజెపి పెద్దపల్లి అభ్యర్థి గోమాస శ్రీనివాస్



**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

కేంద్రంలో మూడవసారి మోడీ సర్కారు అధికారంలోకి రానున్నదని, ఈ సారి పెద్దపల్లి పార్లమెంట్‌లో బిజెపి గెలుపు ఖాయమని బిజెపి పెద్దపల్లి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ అన్నారు. బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు నెలల నుంచి బిజెపి పార్టీ గెలుపు కోసం రాత్రింభవళ్లు పని చేసిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలిపారు. వారి కష్టం వృథాకాకుండా పెద్దపల్లి పార్లమెంట్‌లో మొట్టమొదటిసారిగా బిజెపి గెలుపు అనంతరం వారికి తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. బిజెపికి రైతులు, మహిళలు, యువకులు, ఉద్యోగస్తులు ప్రతి ఒక్కరూ కూడా ప్రధాని మోడీ పది సంవత్సరాలలో సుపరిపాలనపై విశ్వాసంతో ఓటు వేశారని అన్నారు. ఎవరిని అడిగిని ప్రతి పది మందిలో ఏడు, ఎనిమిది మంది బిజెపి పార్టీకే ఓటు వేశామని చెబుతున్నారని, ఫైనల్‌గా గెలుపోటములు నిర్ణయించేది కేవలం ఓటర్లు మాత్రమేనని, వంద శాతం ప్రతి బూత్‌లో, ప్రతి ఊర్లో బిజెపి గెలవాలని, బిజెపికి ప్రజలు స్వతహాగా ఓటు వేయడం జరిగిందని, వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అంతకు ముందు పార్టీల 60 సంవత్సరాల పాలనలో లేని నీతివంతమైన ధర్మబద్ధమైన పాలన ప్రధాని మోడీ పది సంవత్సరాల పాలనలో ప్రజలు చూశారని అన్నారు. మోడీ ప్రధాని అయ్యాక మన దేశ జిడిపి పెరిగిందని, ప్రపంచ స్థాయిలో అనేక రంగాల్లో భారత్ ముందుకు పోతుందని, ప్రజలకు వారు సమర్థవంతమైన పాలన, బలమైన లీడర్షిప్‌ను ఈ భారత దేశానికి అందించారని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించి, చట్టసభలలో పోయే విధంగా అవకాశం కల్పించారని, అదేవిధంగా దళిత వర్గానికి న్యాయం చేయడమే కాకుండా దళిత వర్గంలో ఉన్నటువంటి ఉప కులాలకు మేలు చేసేలా కమిషన్‌ను కూడా వేయడం జరిగిందని, తెలంగాణ రాష్ట్రంలోమొట్టమొదటి బిసి ముఖ్యమంత్రిని చేస్తామని బిజెపి పార్టీ కట్టుబడి ఉందని, కాబట్టే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిసిలు అత్యధికంగా బిజెపికి ఓట్లు వేశారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీలేదని, అందుకే ఆరు నెలల్లోనే కాంగ్రెస్ పార్టీని ప్రజలు విస్మరించి, భారతీయ జనతా పార్టీకి ప్రజలు ఓటు వేశారని అన్నారు. సమావేశంలో బిజెపి పార్లమెంట్ కన్వీనర్ వెంకటేష్ గౌడ్, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్, పార్లమెంట్ కో కన్వీనర్ దాడి సంతోష్, పార్లమెంట్ కో కన్వీనర్ లక్ష్మణ్ యాదవ్, తంగెడ రాజేశ్వర రావు, పోల్సాని సంపత్ రావు, కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, కౌన్సెలర్ రాజం, మహంత కృష్ణ, కారంగుల శ్రీనివాస్, పెంజర్ల రాకేష్, వేల్పుల రమేష్, ఉప్పు కిరణ్, గుడ్ల సతీష్, పిట్ట వినయ్, పిట్ట భాస్కర్, కుమారస్వామి, హరీష్, మధూకర్, రాజేందర్, కరుణాకర్, సతీష్ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## సింగరేణి సిఅండ్ఎండికి కార్మికుల సమస్యలపై వినతి



**గోదావరిఖని, ప్రభాతవార్త.**

హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సంస్థ సిఅండ్ఎండి బలరాం నాయక్‌ను నాయకులు కలిసి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సోమవారం వినతి పత్రాన్నిసమర్పించారు. వినతి అందించిన వారిలో తెలంగాణ జన సమితి రాష్ట్ర జనరల్ సెక్రటరీ నిజ్జన రమేష్, తెలంగాణ సింగరేణి ఉద్యోగులసంఘం లీగల్ అడ్వైజర్ రత్నం కిరణ్, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య, ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి కుమారస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవి సత్యం, రాష్ట్ర నాయకులు వెంగళ కనయ్య, జైపాల్ సింగ్ మాదరబోయిన వెంకటేష్, ఈరెంటి శ్రీధర్ ఇతరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చౌరస్తా ఫుట్ ఓవర్ బ్రిడ్జీ నిర్మించాలని వినతి

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

రద్దీగా ఉండే మున్సిపల్ చౌరస్తాలో ప్రజలు రోడ్డు దాటడానికి సౌకర్యం లేకపోవడం వల్ల ప్రజల జీవితాలకు తీవ్ర ప్రమాదాన్ని కలిగిస్తుందని, ప్రత్యేకంగా రద్దీ సమయాల్లో కళాశాల విద్యార్థులు, ఎక్కువ సంఖ్యలో రోడ్డు దాటుతున్నారని, ఒకవైపు జూనియర్ కాలేజీ, డిగ్రీ, పిజి కాలేజీలు, మరో వైపు మెడికల్ కాలేజీలున్నాయని, ఈ చర్య ప్రమాదాలను తగ్గించడమే కాకుండా ట్రాఫిక్ అంతరాయలను కూడా నిరోధిస్తుందని, విద్యార్థుల భద్రత, ప్రజల శ్రేయస్సు కోసం ఫుట్‌ఓవర్ బ్రిడ్జీ నిర్మాణానికి వచ్చే బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇవ్వాలని నగర కమిషనర్‌కు బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. జనగామ మండల అధ్యక్షుడు గుండబోయిన భూమయ్య, లక్ష్మినగర్ మండల అధ్యక్షుడు కోడూరి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్, గోపగోని నవీన్ గౌడ్, కొమ్ము గట్టయ్య, బానాల స్వామి, మామిడాల శ్రీనివాస్, బిజెపి నాయకులు పిడుగు క్రిష్ణ, కోమల మహేష్, కొండపర్తి సంజీవ్, సుల్వ పద్మ, అపర్ణ, మచ్చ విశ్వాస్, పైతరి రాజు, తిరుపతి, సత్యం, రాజ్‌కుమార్ చారి, దాసరి శ్రీనివాస్, కుర్రె రాజేందర్, శివరాం, ఫృథ్వీ రాజ్, మహేందర్, నరేష్ తదితరులున్నారు.



## క్రీడాకారులకు పండ్ల పంపిణీ



**జూలపల్లి, ప్రభాతవార్త :**

జూలపల్లి మండల కేంద్రంలో ఇటీవల నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరాన్ని సందర్శించి సోమవారం రోజున క్రీడాకారులను కలిసిన సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు అమరగానీ గంగధర్‌గౌడ్ వారికి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబరెడ్డి, కమలాకర్‌రెడ్డి, బత్తిని సతీష్‌గౌడ్, రాజమౌళి, బొమ్మ సతీష్, రాజశేఖర్, కొమ్మ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ మల్లిఖార్జున స్వామి

# కల్యాణ మహోత్సవం



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలోని శ్రీ గుట్ట మల్లిఖార్జునస్వామి కల్యాణ మహోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. వేద బ్రహ్మణుల మంత్రోచ్ఛరణలతో మేడలమ్మ, కేతలమ్మ సహిత శ్రీ మల్లిఖార్జునస్వామి కల్యాణ మహోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. అనంతరం సాయంత్రం అగ్నిగుండాల కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారికి మంగళహారుతులు కట్నకానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కల్యాణ మహోత్సవం పురస్కరించుకుని అన్నధాన కార్యక్రమం నిర్వహించారు. కొత్తపల్లి యాదవ సంఘానికి చెందిన పలువురు సంఘ సభ్యులు దగ్గరుండి కల్యాణ మహోత్సవ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## కేవీకే లో ఘనంగా స్వర్ణోత్సవాలు



**రామగిరి-ప్రభాతవార్త**

భారతదేశంలో కృషి విజ్ఞాన కేంద్రాలు ఏర్పాటు చేసి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఖిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఏ శ్రీనివాస్ ఆద్వర్యంలో స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రం ఎల్లవేళలా రైతులకి అందిస్తున్న సేవలు గురించి మరియు రైతు అభివృద్ధి కార్యక్రమాల గురించి హాజరైన రైతులకు వివరించారు. ముఖ్యంగా కృషి విజ్ఞాన కేంద్రం నూతన సాంకేతికతలపైన క్షేత్ర ప్రదర్శనలు, ప్రథమ శ్రేణి ప్రదర్శనలను రైతు క్షేత్రంలో నిర్వహిస్తూ సాంకేతికతల పనితీరును రైతు క్షేత్రంలోనే అంచనా వేయడం జరుగుతుందన్నారు. నూతన సాంకేతికతల పైన రైతులకి అవగాహన కల్పిస్తూ రైతుల చేత కొత్త సాంకేతికతలను వాడేలా ప్రోత్సాహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

## తోటి ఆటో డ్రైవర్ కు ఆర్థిక సాయం



**కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :**

మండలంలోని పెద్దరాతిపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ దీపక్ గత కొద్ది రోజులుగా కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు వైద్యాశాలలో చికిత్స పొందుతున్నాడు. దీపక్ కి తోటి డ్రైవర్లు అందరు కలిసి 8000 రూపాయలు సోమవారం ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ఎండి చాంద్‌పాషా, ఉపాధ్యాక్షుడు మేకల కుమార్, అలెక్కి అశోక్, అల్లేం శంకర్ ,చంద్రమౌళి, బల్ల రమేష్, రాజు, నరేష్, తదితరులున్నారు.

# అక్రమంగా  చెరువులో మొరం తరలింపును అడ్డుకున్న రైతులు



రామడుగు ప్రభాతవార్త:

మండలంలోని దేశరాజుపల్లి గ్రామంలోని ఊర చెరువు నుండి అక్రమంగా తరలిస్తున్న మొరాన్ని గ్రామస్తులు రైతులు సోమవారం అడ్డుకున్నారు. ఈ మేరకు రైతులు మాట్లాడుతూ గత పదిహేను రోజుల క్రితమే గ్రామ ఊర చెరువు నుండి మొరాన్ని తరలిస్తుండటాన్ని రైతులు  గ్రామస్తులం కలిసి అడ్డుకున్నా మన్నారు. మొరం తరలింపు కార్యక్రమం అగిందనుకుంటే గుట్టు చప్పుడు కాకుండా మళ్లీ సోమవారం రోజున బారీ వాహానాలతో తరలిస్తున్న మొరం తరలింపును అడ్డుకున్నామన్నారు. కొత్తపల్లి, మనోహరబాద్ రైల్వే పనుల్లో భాగంగా మొరం తరలింపునకు సంబందిత అధికారుల నుండి అనుముతులున్నాయంటూ సదరు కాంట్రాక్టర్ సిబ్బంది చెపుతున్నారు. చెరువులోని మొరాన్ని తరలిస్తే చెరువు క్రింద ఉన్న బావులు ఇప్పటికే ఎండిపోయాయన్నారు. యాసంగి పంటలకు నీళ్ల లేక వరి పంటలు ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా భవిష్యత్తుతరాలకు ఎవరైనా ఇండ్లు కట్టుకుందామంటే మొరం దొరకని పరిస్థితి దాపురించిందన్నారు. ఏదేమైనా మా గ్రామ ఊర చెరువు నుండి మొరం తరలించేదిలేదని రైతులు గ్రామస్తులు ఎక్స్ కవేటర్లు, జేసిబి, టిప్పర్లను అడ్డుకున్నారు. అదేవిధంగా గతంలోనే తరలింపును అడ్డుకున్న మళ్లీ తరలింపు కార్యక్రమాన్ని కొనసాగింపులో స్థానిక నాయకులు ప్రమేయం ఉందంటూ గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

## రైతాంగాన్ని ఆదుకోవాలని తహసీల్దార్‌కు వినతి

చొప్పదండి ప్రభాతవార్త:



ఆరుగాలం శ్రమించే రైతన్నలను ఆదుకోవాలని మండల తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు బిజేపి మండలశాఖ అధ్యక్షులు మావురం సుదర్శన్ రెడ్డి ఆద్వర్యంలో తహసీల్దార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు అన్నదాతలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం వ్యవహారిస్తున్న నిర్లక్ష్య దోరణితో రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. తక్షణమే రైతుల్ని ఆదుకుని క్వింటాలుకు ఐదువందల రూపాయల బోనస్ ఇవ్వాలని అన్నారు. రైతుభరోసా పదిహేనువేల రూపాయలు, రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల శాఖ అద్యక్షులు ఎంపిటిసి తోట కోటేష్, మండల ప్రధాన కార్యదర్శి గొల్ల గట్టయ్య, భూపాలపట్నం మాజీ ఉపసర్పంచ్ బైరగోని కిట్టుగౌడ్, దళితమోర్చా ఉపాధ్యాక్షులు చాతర్ల శ్రీనివాస్, కుక్కల అంజయ్య, దళిత మోర్చా కార్యదర్శి జూపాక లక్ష్మయ్య, దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి ఎడ్ల సురేష్, నాయకులు ముద్దం చందు, ఊరడి విఠల్, కైరి రామకృష్ణ, గుంటి ఐలయ్య, పలువురు బిజేపి నాయకులు పాల్గోన్నారు.

చొప్పదండి వార్త

## ఎంసెట్‌లో సత్తా చాటిన ముద్రకోల వర్షిత్

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి మండల పరిధిలోని కొలిమికుంట గ్రామానికి చెందిన ముద్రకోల వర్షిత్ ఎంసెట్‌లో సత్తా చాటి పలువురితో అభినందనలు పొందారు ఈ మేరకు కొలిమికుంటకు చెందిన ముద్రకోల సునిత తిరుపతి దంపతుల కుమారుడు ముద్రకోల వర్షిత్ కరీంనగర్ నగరంలోని ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎంసెట్ ఫలితాలలో రాష్ట్రస్థాయిలో 575 స్థానాన్ని సంపాదించి కళాశాల కీర్తిని ఎగురవేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన వర్షిత్ అత్యున్నత ర్యాంకు సాధించడంతో చొప్పదండి పట్టణంతోపాటు కొలిమికుంట గ్రామస్తులు అయనను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్బంగా ముద్రకోల వర్షిత్  మాట్లాడుతూ ఐఏఎస్ సాధించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తానని అన్నారు. తాము నిరుపేద కుటుంబానికి చెందినవారమని కన్న తల్లిదండ్రులకు తాను ఐఏఎస్ సాధించి వారికళలను నేరవేరుస్తానని అన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

చొప్పదండి ప్రభాతవార్త :



చొప్పదండివ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మెన్ గుర్రం ఏసురెడ్డి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ సందర్బంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి, బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శులు బత్తుల లక్ష్మి నారాయణ, చేపూరి సత్యనారాయణ, బిజేపి పట్టణ అద్యక్షులు బత్తిని ప్రశాంత్, బిజేవైఎం నాయకులు గుర్రం సమరసింహారెడ్డి,  నాయకులు గుండేటి శివకుమార్, చల్లా అనూష్, మంచికట్ల మల్లేష్, అనుకారి సాయి, ఎడవెల్లి రాజారాం,పూదరి మదు, మాచర్ల శశికుమార్, పాల్గోన్నారు.

## కన్యకా పరమేశ్వరిమాతకు వెండి కడియాలు బహుకరణ

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి మాతకు అమ్మవారి జన్మదినం సందర్బంగా చొప్పదండి పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘం మాజీ పట్టణ అద్యక్షులు కొత్తపల్లి లక్ష్మణ్‌బాబు విజయలక్ష్మి దంపతులు, కొత్తపలి నిహారిక సాయికిరణ్ దంపతులు, బూర్గు సౌమ్య రాకేష్ దంపతులు సంయుక్తంగా మూడు జతల వెండి కడియాలు అమ్మవారికి బహుకరించారు. వీరి కుటుంబాలకు కరుణ కాటక్షలు ఉండాలని అర్చకులు అశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు కొల్లూరి ఆనందం, నలుమాచు రామకృష్ణ, బొల్లం సాంబమూర్తి, నలుమాచు సుధాకర్, ఆర్యవైశ్య సంఘాల సమాఖ్య నాయకులు పాల్గోన్నారు.

## చెరువు అక్రమణకు గురికాకుండా చూడాలి

-ఈటల రాజేందర్‌కు వినతి పత్రం అందజేత

అనంతగిరి ప్రభాతవార్త:



అనంతగిరి మండల పరిధిలోని వాయల సింగారంలో గల ఊర చెరువు ఆక్రమణకు గురి కాకుండా చూడాలని ఆ గ్రామానికి చెందిన పలువురు ముదిరాజ్ సంఘం సభ్యులు రైతులు మాజీ మంత్రి ఈటల రాజేందర్‌కు వినతిపత్రం అందించారు. చెరువపైనే 350 మత్స్యకార కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయని, అక్రమంగా చెరువలో మట్టి తవ్వి మునక భూములను పైకి లేఫి అక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకొని ఆక్రహనకు గురికాకుండా చూడాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఇప్పటికే 150 ఎకరాల శికం భూమిలో చెరువు మట్టితో పూడ్చి నింపారని, చెరువు పైనే ఆధారపడి సేద్యం చేసుకుంటున్న రైతులకు భవిష్యత్తులో నీటి కష్టాలు ఎదురవుతాయని వారి దృష్టికి తీసుకువెళ్లారు. అధికారులచే వెంటనే ఎఫ్‌టిఎల్ సర్వే చేయించి చెరువు చుట్టూ బౌండరీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో వంగవీటి శ్రీనివాసరావు, పగిడి రామారావు, శీలం సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పతి ఒక్కరు దైవభక్తిని కలిగివుండాలి

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

కట్టంగూర్, మే 20,ప్రభాతవార్త

దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరు తుందని, ప్రతి ఒక్కరు దైవభక్తిని కలిగివుండాలని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పేర్కొన్నారు. సోమవారం  మండలంలోని అయిటి పాముల గ్రామ పంచాయతీ పరిధిలోని రసూల్‌గూడెంలో జరిగిన గంగమ్మ తల్లి పండుగకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యే వీరేశానికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయాభివృద్ధికి తనవంతు సహాయం చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, సీనియర్ నాయకులు బచ్చుపల్లి గంగాధర్‌రావు, మాజీ సర్పంచి బెజవాడ సరోజనసైదులుగౌడ్, మాజీ ఉపసర్పంచి ముత్యాల లింగం, యాదవ సంఘం నాయకులు  పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

ఆత్మకూర్ ఎస్,20మే,ప్రభాతవార్త:

మండల పరిధిలోని తుమ్మల పెన్‌పహాడ్ గ్రామంలో క్రేన్‌తో వ్యవసాయ బావి పూడిక తీస్తుండగా, ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది.గ్రామానికి చెందిన వరికుప్పల కనకయ్య కుమారుడు వరికుప్పల అఖిల్(19) తన కుటుంబ సభ్యులతో కలిసి వ్యవసాయ బావి వద్ద పూడిక తీస్తుండగా, ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి మృతి చెందాడు.తండ్రి కనకయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సైదులు తెలిపారు

## మున్సిపల్ కార్మికులు తగు జాగ్రత్తలు పాటించాలి

– జిల్లా మున్సిపల్ ఫోరం చైర్మెన్ వడ్లూరి గంగరాజు

**చొప్పదండి ప్రభాతవార్త:** ఎండల తీవ్రత రోజు రోజుకు పెరుగుతుండడంతో మున్సిపల్ కార్మికులు తగు జాగ్రత్తలు పాటించాలని జిల్లా మున్సిపల్ కౌన్సిల్ ఫోరం చైర్మెన్ 6వ వార్డు కౌన్సిలర్ వడ్లూరి గంగరాజు అన్నారు. ఈ మేరకు మున్సిపల్ కార్మికులు దుర్గరాజు, వడదెబ్బ సోకి అసుపత్రిలో చికిత్స పొందడంతో ఆయనను పరామర్శించి మాట్లాడారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ నాగరాజుతో చరవాణిలో మాట్లాడి ఎండల తీవ్రత ఎక్కువగా ఉందని మున్సిపల్ కార్మికులందరికి ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని కోరారు.



## ఎలాంటి ఆంక్షలు లేకుండా ధాన్యం కొనుగోల్లు చేపట్టాలి

బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్



వేములవాడ, ప్రభాతవార్త.

కల్లాల్లో నిలిచిపోయిన, అకాల వర్షాలతో తడిచిన ధాన్యాన్ని బేషరతుగా ఎలాంటి ఆంక్షలు లేకుండా వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్ డిమాండ్ చేశారు. బిజెపిజాతీయయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పిలుపు మేరకు బిజెపి ఆధ్వర్యంలో వేములవాడ ఆర్డీఓకు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు విషయంలో నిర్లక్ష్యం వహించడం వల్ల రైతులు పండించిన ధాన్యం అకాల వర్షాలతో కల్లాల్లోనే తడిసిమొలకెత్తుతున్నాయని, ఇప్పటికీ ధాన్యం కొనుగోల్లు లేక రైతులు నానా కష్టాలు పడుతున్నారని అన్నారు. ఇలాగే ప్రభుత్వం కొనుగోళ్ళ విషయంలో జాప్యం చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కౌన్సెలర్ రేగుల సంతోష్ బాబు, అర్బన్ మండల అధ్యక్షులు చింతపల్లి వెంకటేశ్వర రావు, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు కోల కృష్ణ స్వామి, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు సంటి మహేష్, జిల్లా కార్యదర్శి బుర్ర శేఖర్ గౌడ్, గడ్డ మీద శ్రీనివాస్, పిస్సింటిహనుమండ్లు, జింక అనిల్, గుడిసె మనోజ్, వివేక్ రెడ్డి, రాజ్‌కుమార్, సురువు వెంకట్, ప్రశాంత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



చందుర్తి, ప్రభాతవార్త

చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన బంటు ఆనందం అనారోగ్యంతో బాధ పడుతూ గత నాలుగు రోజుల క్రితం మృతి చెందగా, విషయం తెలుసుకున్న దుబాయిలో ఉన్న మల్యాల గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికులు నిరుపేద కుటుంబానికి పది హేను వేల రూపాయల ఆర్థిక సహాయంతోపాటు క్వింటాల్ బియ్యంను సోమవారం అందజేశారు. మర్రి అంజయ్య, నేదూరి బాబు, గడ్డ మీద భూమయ్య, అడ్డగట్ల లక్ష్మణ్, రొండి కిషన్, బండపల్లి దేవయ్య, తూం దేవేంద్ర, పులి పర్శ రాములు, పాటి శ్రీనివాస్‌లు ఈ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాందాల అబ్రహం, మాదం బాబు, లోకోజీ సతీష్, గొరై నందు, బండపల్లి వినీత్, కొడగంటి గంగాధర్, మూడపల్లి ముఖేష్ పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా ద్వితీయ వార్షికోత్సవాన్ని జయప్రదం చేయండి

### జిల్లా అధ్యక్షులు సీరారపు వెంకటేష్

రామగిరి-ప్రభాతవార్త



హెచ్ఆర్సీఐ సంస్థ స్థాపించి రెండు సంవత్సరాలు అయిన సందర్భంగా ఈనెల 25వ తేదిన విశాఖపట్నం,సింహాచలంలో గల ఎస్ఎస్ఆర్ కళ్యాణ మండపం నందు ద్వితీయ వార్షికోత్సవం జరుపుటకు జాతీయ కమిటీ నిర్ణయించడం జరిగిందని జిల్లా అధ్యక్షులు సీరారపు వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్ష కార్యదర్శులు,దక్షిణ భారతదేశ అధ్యక్ష కార్యదర్శులు,మహిళలు,తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు,ఏపి మహిళా అధ్యక్షులు వివిధ ఉన్నతమైన హెచ్ఆర్సీ సభ్యులందరు హాజరు కానున్నారని,కావున్ ఈ ద్వితీయ వార్షికోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వెంకటేష్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయండి

తహశీల్దార్‌కు బిజెపి నాయకుల వినతి పత్రం



చందుర్తి, ప్రభాతవార్త.

ధాన్యం కొనుగోళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని చందుర్తి బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం డిప్యూటీ తహశీల్దార్ శ్రీలతకు సోమవారం నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్బంగా బిజెపి అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, బిజెపి మండల అధ్యక్షుడు రాకేష్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్ల ఇప్పటికీ పూర్తి కాలేదని, అకాల వర్షాల వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వెంటనే పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోళ్ల పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీగా ఇచ్చిన హామీ ధాన్యంకు 500 బోనస్, పూర్తి స్థాయిలో రైతు రుణ మాఫీ అమలు చేయాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు చింతకుంట గంగాధర్, చిర్రం తిరుపతి, నాయకులు పేరుక గంగరాజు, రాంరెడ్డి, వెంకట్ రెడ్డి, ఒరగంటి విజయ్, మర్రి మల్లేశం, తిరుపతి నాయక్, చింతకుంట సాగర్, చిలుముల హనుమయ్య చారి, విజేందర్, మల్లేశం, రాజు, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు శాఖ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు



చందుర్తి, ప్రభాతవార్త.

జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలను చందుర్తి మండలం మల్యాల జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం స్థానిక ఎస్ఐ శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగా వాలీబాల్ పోటీలకు 9 జట్లు, కబడ్డీ పోటీలకు ఐదు జట్లు రావడం జరిగిందని అన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ జట్లకు బహుమతులు అందజేసి జిల్లా స్థాయికి క్రీడలకు పంపించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చేయూత



చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన బంటు ఆనంద్ అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని చందుర్తి మండల కాంగ్రెస్ నాయకులు మ్యాకల పర్శ రాములు సోమవారం పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సంటి ప్రసాద్, ఈసరి శ్రీనివాస్, మ్యాదరి మనోహర్, ప్రసాద్, మ్యాదరి వికాస్, గోంటి మహేష్, వట్టెముల చంద్రయ్య పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

వేములవాడ, కోనరావుపేట, చందుర్తి, రుద్రంగి, బోయినపల్లి, వేములవాడ రూరల్

## రాజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు



వేములవాడ, ప్రభాతవార్త.

ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సోమవారం భక్తులు పోటెత్తారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తులు పవిత్ర ధర్మ గుండంలో పుణ్య స్నానాలు ఆచరించి, తలనీలాలు, నిలువెత్తు బంగారం, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని తరించారు. స్వామివారి దర్శనానికి మూడు గంటల సమయం పట్టింది. భక్తులకు ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## ఘనంగా సీతారాముల స్వామి కల్యాణం



చందుర్తి, ప్రభాతవార్త:

చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో శ్రీ భక్త ఆంజనేయస్వామి ఆలయంలో సీతారాముల స్వామి కళ్యాణం సోమవారం అత్యంత వైభవంగా, కన్నుల పండుగగా జరిగింది. ఆలయ ద్వితీయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని కళ్యాణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కళ్యాణ వేడుకలకు గ్రామస్తులే కాకుండా చుట్టూ పక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. ఇదే గ్రామానికి చెందిన పిట్టల రాజయ్య ఆలయ నిర్మాణానికి కృషి చేశారు. ఈ కార్యక్రమంలో చందుర్తి సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, పోతరాజు నగేష్, ఎడ్ల కిషన్ తదితరులు పాల్గొని, పూజలు నిర్వహించారు. గాలిపల్లి కాశయ్య, నల్లాపు దివాకర్, ఎడ్ల వెంకటేశం, కాపెల్ల నరేష్, మల్లేశం, శంకర్, నాగరాజు తదితరులు అన్నదాన కార్యక్రమానికి సహకరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## బీరప్ప ఉత్సవాల్లో జడ్పిటిసి

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం రామారావుపల్లె గ్రామంలో జరిగిన బీరప్ప ఉత్సవాల్లో చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్ సోమవారం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. రామారావుపల్లె గ్రామంలో గత మూడు రోజుల నుంచి బీరప్ప ఉత్సవాలు జరుగుతుండగా, ఉత్సవాల్లో భాగంగా స్వామివారిని జడ్పిటిసి దర్శించుకొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మ్యాకల గణేష్, నాయకులు ముస్కు ముకుంద రెడ్డి, అజయ్ రెడ్డి, కిష్టస్వామి, శ్రీనివాస రెడ్డి, బీరయ్య తదితరులున్నారు.



## బిఆర్ఎస్ కార్యకర్తకు ప్రమాద భీమా చెక్కు అందజేసిన చల్మెడ



**వేములవాడ రూరల్, ప్రభాత వార్త:**
వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త పాముల పర్సయ్య ఇటీవల ప్రమాదంలో గాయపడి మృతి చెందగా వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ తరపున ప్రమాద భీమా రూపాయలు 2 లక్షల చెక్కును సోమవారం బిఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జీ చల్మెడ లక్ష్మీనరసింహా రావు చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. వారి వెంట జడ్పిటిసి మ్యాకల రవి, ఎంపిటిసి రవిచంద్ర రావు, సీనియర్ నాయకులు రమణ రావు, హరికృష్ణ, రాజిరెడ్డి, కట్ట తిరుపతి, కట్ట శ్రీనివాస్, రవి, అరుణ్, మహేష్, శ్రీకాంత్, పర్శరాములు, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## వరి ధాన్యం రైతులకు 500 బోనస్ ఇవ్వాలి



**మల్యాల, ప్రభాత వార్త:**
వరి ధాన్యం అమ్మిన రైతులకు 500 రూపాయల బోనస్ ను ప్రభుత్వం వెంటనే అందజేయాలని మల్యాల మండల బిజెపి నాయకులు సోమవారం మండల తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. అకాల వర్షాలు పడి ధాన్యం తడిసిన రైతులకు ఎలాంటి కోత లేకుండా కొనుగోలు చేయాలని, తాలు, తరుగు పేరుతో తేమ రావడం లేదని వడ్లు కొనుగోలు చేయడం లేదని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనేక కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు నిలిచిపోయాయని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కొనుగోలును వేగవంతం చేసి రైతును ఆదుకోవాలని లేకుంటే బిజెపి పక్షాన ఆందోళన చేపడుతామని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు చైతన్య, మండల శాఖ అధ్యక్షులు నేరేళ్ళ శ్రావణ్, సురేష్, లత, రమ, మల్లేశంతో పాటు పలువురు బూత్ కమిటి అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఘనంగా మున్సిపల్ చైర్‌పర్సన్ వివాహ వార్షికోత్సవ వేడుకలు



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:**
సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి వివాహ వార్షికోత్సవ శుభాకంక్షాలు ప్రజా ప్రతినిధులు తెలిపారు. సోమవారం చైర్‌పర్సన్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం కళ చక్రపాణిల పెండ్లి రోజు సందర్భంగా కౌన్సిలర్లు, కల్లూరి రాజు,గెంట్యాల శ్రీనివాస్, సీనియర్ నాయకుడు సందీప్, సెస్ పోల్ ప్రతినిధి శంకర్, దిడ్డి రాజు, బత్తుల రమేష్, ఎలుక వెంకటేశం, అడెపు సత్యనారయణ,అజయ్, సంకపాటి మనోజ్,బిఆర్ఎస్ నాయకులు సత్తర్, మునీర్, సాయి, శాలువతో సత్కరించారు. రాధకృష్ణ ప్రతిమ అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా ముగిసిన 21 రోజుల హనుమాన్ చాలీసా నగర సంకీర్తన





**మల్యాల, ప్రభాత వార్త:**
మల్యాల మండల కేంద్రంలోని శ్రీ మఠం ఆంజనేయ స్వామి ఆలయంలో జరగనున్న 25వ వార్షికోత్సవం సందర్భంగా పలువురు భక్తులు హనుమాన్ దీక్షలు చేపట్టగా 21 రోజులుగా హనుమాన్ చాలీసా తో పాటు నగర సంకీర్తన కార్యక్రమాలు సోమవారంతో ఘనంగా ముగిశాయి. అంతేకాకుండా జయ జయ రామ అనే ఏకనామ స్మరణతో కార్యక్రమాలను కూడా ఘనంగా నిర్వహించారు. సోమవారం సాయంత్రం ఆలయంలో స్వామివారి సన్నిధిలో కుంకుమ పూజలు కూడా శ్రీ మౌనస్వామి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఆలయ నిర్వహకులు, గురుస్వామి మిట్టపల్లి లక్ష్మీనారాయణ తెలిపారు.

## వ్యాధులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరపాలి

**మల్యాల, ప్రభాత వార్త:**
మల్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం జిల్లా వైద్యాధికారి శ్రీధర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వైద్య సిబ్బందితో కలిసి సమీక్ష జరిపారు. సంక్రమిత, అసంక్రమిత వ్యాధుల పట్ల సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరిపి కేసుల సంఖ్యను తగ్గించేందుకు కృషి చేయాలని అన్నారు. అంతేకాకుండా ఇమ్యూనైజేషన్ తో పాటు గ్రామాల్లో బిసి, షుగర్ వ్యాధిగ్రస్తుల ను రెగ్యులర్ గా పరీక్షలతో పాటు సకాలంలో మందులు వాడుటకు, దోమల నివారణకు ప్రతి శుక్రవారం డ్రై డే పాటించేందుకు గ్రామాల్లో వైద్య సిబ్బంది పాటు పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఐఓ శ్రీనివాస్, స్థానిక వైద్యాధికారి మౌనిక తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## భీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే విజయ రమణ రావు



**ఓదెల, ప్రభాత వార్త:**
ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో శ్రీ భీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి దర్శనానికి వచ్చిన ఎమ్మెల్యే విజయ రమణ రావు ను ఆలయ కమిటి ఘనంగా స్వాగతం పలికి వారిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణ రావు మాట్లాడుతూ... మంచిగా పంటలు సమృద్ధిగా పండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండి ఆయురారోగ్యాలతో ఉండాలని భీరప్ప స్వామిని కోరుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చొప్పరి సారమ్మ, రాజయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట సత్యనారాయణ రెడ్డి, కుర్మ సంఘం నాయకులు గుంటి చేరాలు, గుంటి సదయ్య, పార్టీ నాయకులు, సంఘం నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త

మంథని, మంథని ముత్తారం, కమాన్‌పూర్, రామగిరి

## పెద్ద హనుమాన్ జయంతి గోడ ప్రతులను ఆవిష్కరించిన కలెక్టర్



**మల్యాల, ప్రభాత వార్త:**
ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారి ఆలయంలో ఈనెల 30 నుండి జూన్ 1 వరకు జరిగే పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాల కు సంబంధించిన గోడ ప్రతులను, కరపత్రాలను, ఆహ్వాన పత్రికలను సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ తో పాటు కొండగట్టు ఆలయ కార్యనిర్వహణ అధికారి, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## అంజన్న కోనేరులో.... చిన్నారుల జలకాలాటలు...



**మల్యాల, ప్రభాత వార్త:**
కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలోని పుష్కరిణిలో సోమవారం ఎండవేడి నుండి ఉపశమనానికి కొండగట్టుకు వచ్చిన భక్తులు వారి పిల్లలు కొనేరులో కాసేపు జలకాలాటతో సేద తీరారు. సుమారు గంటకు పైగా పిల్లలు కోనేరులోనే ఈత కొడుతూ సరదాగా వేడి తాపాన్ని తీర్చుకున్నారు. కాగా పిల్లల ఆనందాన్ని చూసి తల్లిదండ్రులు, అంజన్న క్షేత్రానికి వచ్చిన భక్తులు కాసేపు తిలకించిన దృశ్యం ఇది.

## పోలీస్ శాఖ అధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటిలు

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**
రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ శాఖ అధ్వర్యంలో దోస్తీ మీట్ 2024 మండల స్థాయి క్రీడా పోటిలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పి అఖిల్ మహాజనన సోమవారం తెలిపారు.ఈ సందర్భగా ఎస్పి మాట్లాడుతూ ఈ నెల 23న నిర్వహించబోయే దోస్తీ మీట్ క్రీడా పోటీలలో పాల్గొనే క్రీడాకారులు మండల స్థాయి పోలీస్ స్టేషన్‌లలో జట్లు వివరాలను అందించాలని తెలిపారు.

మండల స్థాయి గెలిచిన జట్లకు జిల్ల స్థాయి పోటీలలో పాల్గొనడం జరుగుతుందని అన్నారు.గ్రామీణ ప్రాంత యువత శక్తి వంతమైన సామర్థ్యాలను వెలికితీయుడానికి, చెడు అలవాట్లు దారిమల్లకుండా మాధకద్రవ్యాల వినియోగం ద్వారా కలిగే అనార్ధల పట్ల యువతలో అవగాహన పెంపోదించడం కోసం జిల్లా పోలీస్ శాఖ అధ్వర్యంలో మండల స్థాయిలో దోస్తీ మీట్ కబ్బడి,వాలిబాల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఎస్పి తెలిపారు. ఈ నెల 22లోపు పేర్లను నమోదు చేసుకోవాలని అన్నారు.

# మర్రిగూడ ఎంపిపిగా గండికోటకే పట్టం రంగం సిద్ధం

..మా సార్ మాటే మాకు శిరోధార్యం

..కాంగ్రెస్ ఎంపిటిసిల ఏకాభిప్రాయం

**మర్రిగూడ,20మే,ప్రభాతవార్త:**

తిరుగండ్లపల్లి ఎంపిటిసి గండికోట రాజమణి హరికృష్ణను మర్రిగూడ ఎంపిపిగా ఎన్ను కునేందుకు రంగం సిద్ధమైంది. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడినడ రాజగోపాల్‌రెడ్డి సారు మాటే మాకు శిరోధార్యం అని కాంగ్రెస్ ఎంపిటిసిలు ఏకాభిప్రాయం వెలిబుచ్చినట్లు సమగ్ర సమాచారం.జిల్లా పరిషత్ సీఈవో జారీ చేసిన ఆదేశానుసారం ఈ నెల 24న ఎంపిటిసిలు మర్రిగూడ మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం కానున్నారు.ఎంపిపి మెండు మోహన్ రెడ్డి అవిశ్వాసంతో ఖాళీ అయిన పదవి భర్తీ చేయడం కోసం ఎంపిటిసిలు నూతనంగా ఎంపిపిని ఎన్నుకునేందుకు ఇటీవల ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిని ఆశ్రయించినట్లు తెలిసింది. టిఆర్ఎస్ పార్టీలో అవమానానికి గురైన తిరుగండ్లపల్లి ఎంపిటిసితో సహా శివన్నగూడ,



దామర భీమనపల్లి, అంతంపేట ఎంపిటిసిలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అంతకు ముందు ఉన్న కాంగ్రెస్ ఎంపిటిసిలు రామ్‌రెడ్డి పల్లి,లెంకలపల్లి, ఖుదాభక్షుపల్లి, కాంగ్రెస్ ఎంపిటిసిలు మొత్తం ఏడుగురు కలిసి ఎంపిపిగా గండకోట రాజమణి హరికృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు ఈ నెల 24న సమావేశం కానున్నారు.ఎమ్మెల్యే అండదండలతో పూర్తి విశ్వాసంతో కాంగ్రెస్ ఎంపిటిసిలు ఏడుగురిలో తిరుగండ్లపల్లి ఎంపిటిసి గండికోట రాజమణి హరికృష్ణను ఎంపిపిగా ఎన్నుకోవడం కోసం రామ్‌రెడ్డిపల్లి ఎంపిటిసి వెన్నమనేని శోభ రవీంద్రర్‌రావును ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి స్వయంగా ఆదేశించినట్లు తెలిసింది.గత ఎన్నికల్లో ఎంపిపిగా మెండు మోహన్‌రెడ్డి మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అప్పట్లో అధికార ప్రభుత్వం టిఆర్ఎస్ పార్టీలో చేరారు.సంవత్సరం క్రితం తిరుగండ్లపల్లి ఎంపిటిసి గండికోట రాజమణి హరికృష్ణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గండికోట హరికృష్ణకు రాజకీయ,ఆర్థిక సంఘ బలం ఉన్నట్లు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సమాచారం సేకరించి ఎంపిపిగా ఎన్నుకోవడంకోసం అన్ని విధాలుగా అర్హతలు కలిగి ఉన్న గండికోటను తమ కాంగ్రెస్ ఎంపిటిసిలకు తెలియజేసినట్లు విశ్వసనీయ సమాచారం.

# మానవత్వం చాటిన గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్

..డాక్టర్ కోడి శ్రీనివాసులు



**చండూరు,20మే,ప్రభాతవార్త:**చండూరు మున్సిపాలిటీ 6వ వార్డులో ఆదివారం రాపోలు సాంబమ్మ అనే నిరుపేద మహిళ అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు వారి ఆర్థిక పరిస్థితులు, స్థితి గతులు తెలుసుకుని వారి కుటుంబానికి 50 కెజిల బియ్యం,నిత్యావసర సరుకులు సోమవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో పున్న భిక్షమయ్య, రావిరాల రాజేంద్ర ప్రసాద్,తిరందాసు నందు,ఏలె సుధాకర్,సరికొండ వెంకన్న, రుద్ర యాదగిరి, గుర్రం అంజయ్య, జూలూరు వెంకటేశ్వర్లు,సంగిశెట్టి సాయి, బోడ విజయకుమార్,తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

...గునమోని కొండల్ యాదవ్

**చింతపల్లి,20మే,ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ చింతపల్లి మండల కోశాధికారి ,మాజీ ఎంపిటిసి గునమోని కొండల్ యాదవ్ అన్నారు. మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలుపుకు సహకరించాలని పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రశ్నించే గొంతుకు నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి ,గత ప్రభుత్వంలో జరిగిన అరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందుకు పెట్టిన నిజమైన



జర్నలిస్టుగా ప్రజలకు వివరించిన తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ గుర్తించి నల్లగొండ,ఖమ్మం,వరంగల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించడం చాలా సంతోషకరమైన విషయమని, దీనిలో భాగంగా ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో చింతపల్లి మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఉన్న పట్టభద్రులను గుర్తించి ప్రతి ఒక్క యూత్ కాంగ్రెస్ నాయకులు సైనికుల్లా పని చేస్తూ తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసే విధంగా సహకరించాలని కోరారు.

# డ్రైనేజీ సక్రమంగా లేక అస్తవ్యస్తం

**మునగాల ప్రభాతవార్త:**



మునగాల మండల కేంద్రంలో డ్రైనేజీ సక్రమంగా లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివరాల్లోకెళ్తే ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లే దారిలోనే డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో రోడ్లపైనే మురుగునీరు పారిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం అధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరించడం గమనార్హం. పారిశుధ్య పనులపై డ్రైనేజీ పనులపై అధికారులు ఎప్పటికప్పుడు రోజువారి రిపోర్ట్ అందిస్తున్న క్రమంలో ఈ దుస్థితి దాపరించడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మండల అధికారులే మండల కేంద్రాన్ని పట్టించుకోవడంతో గ్రామాల పరిస్థితి ఎంత అగమ్య గోచరంగా ఉంటుందని పలువురు తెలుపుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు సమస్యపై దృష్టిసారించి పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

# తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

**నడిగూడెం,మే20, ప్రభాతవార్త :**

ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని ఆయనకే ప్రోగ్రెసివ్ జర్నలిస్టు అసోసియేషన్ మద్దతు తెలుపుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రోగ్రెసివ్ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షుడు ఏనుగుల వీరాంజనేయులు అన్నారు. రాష్ట్రంలో పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి




అక్రమాలను ప్రజలకు వివరించడంలో తీన్మార్ మల్లన్న ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. జర్నలిస్టు రంగంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న మల్లన్న వాటిని అధిగమనించి ఎమ్మెల్సీగా పోటీ చేసే అవకాశాన్ని కల్పించుకున్నందున గెలిపించుకోవాలని అన్నారు. ప్రజాసమస్యలపై పోరాడే ఆయన గెలుపుకు జర్నలిస్టులు అంతా కృషి చేయాలన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

# ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**నడిగూడెం,మే20, ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన నడిగూడెం శ్రీకోదండ రామస్వామి దేవస్థాన 6వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మూల విరాట్‌లకు పంచామృతాలతో అభిషేకాలు చేపట్టారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు ఎంతో నిష్ఠతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గత 6 సంవత్సరాలుగా వార్షికోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తీర్థప్రసాదాలు వినియోగంతో కార్యక్రమం ముగిసింది.



# గుర్రంపోడ్ మసీద్‌కు లక్ష రూపాయల విరాళం అందజేత

**గుర్రంపోడ్, మే 20, ప్రభాతవార్త:**



గుర్రంపోడ్ మండల కేంద్రంలోని మసీద్‌లో మౌలానా ఇంటి నిర్మాణం కోసం ఆదివారం వికెఆర్ కన్స్ట్రక్షన్ అధినేత కాంగ్రెస్ జిల్లా నాయకులు వెలగపూరి కరుణాకర్‌రావు లక్ష రూపాయల విరాళం చెక్కును గుర్రంపోడ్ మాజీ సర్పంచ్ మస్రత్ సయ్యద్ మియా సమక్షంలో మసీద్ కమిటి సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా మస్జీద్ కమిటి సభ్యులు వెలగపూరి కరుణాకర్ రావును శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వెలగ పూరి కరుణాకర్‌రావు మాట్లాడుతూ గుర్రంపోడ్ మండల వ్యాప్తంగా సమాజ అభివృద్ధి కోసం జరుగుతున్న పనులకు సహకారం అందించడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు అక్బర్ మౌలానా, ఖాజీ సాహెబ్, మౌలానా షేక్ రిజ్వాన్, కాంగ్రెస్ నాయకులు గుండెబోయిన కిరణ్, మాజీ సర్పంచ్‌లు రావుల పాటి భాస్కర్, విజయ్, సత్తార్, మైనార్టీ నాయకులు షేక్ ఖాసీం, ఎండి సులేమాన్, సర్వర్, ఖలీల్, నిరంజన్, చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# హాశిష్ మత్తు మందుతో పోలీసులకు పట్టుబడిన అంతర్ రాష్ట్ర స్మగ్లర్

**వరంగల్ క్రైమ్,ప్రభాతవార్త:**



అతి ప్రమాదకరమైన హాశిష్ మత్తు మందును స్మగ్లింగ్‌కు పాల్ప డుతున్న అంతర్రాష్ట్ర స్మగ్లర్‌ను మట్టేవాడ పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. అరెస్టు చేసిన నిందితుడు నుండి సుమారు రూ.4,50,000 విలువైన తొమ్మిది వందల గ్రాముల గంజాయి ఆకుతో తయారు చేసిన హాశిష్ మత్తు పదార్థాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ ఏసీపీ నందిరామ్ నాయక్ వివరాలను వెల్లడిస్తూ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు అంతర్ రాష్ట్ర స్మగ్లర్ కాకినాడా జిల్లా, ఏళేశ్వరం ఎర్రవరంకు చెందిన చింతల వెంకట రాజు అలి యాస్ బాబీ, వయసు 34, ప్రభుత్వ నిషేధిత మత్తు పదార్థంతో హంట్ రోడ్‌లోని ఏదు మోరిల ప్రాంతంలో అనుమానస్పదంగా తిరుగుతున్నట్లుగా పోలీసులకు సమాచారం రావడంతో మట్టేవాడ పోలీసులు తెలంగాణ నార్కోటిక్ అనాలాసిస్ విభాగం అధికారులతో కల్సి మత్తు పదార్థంను విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న నిందితుడిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా నిందితుడి వద్ద నిషేధిత మత్తు పదార్థం హాశిష్ గుర్తించిన పోలీసులు పంచుల సమక్షంలో మత్తు పదార్థాన్ని స్వాధీనం చేసుకొని నిందితుడిని అరెస్ట్ చేసి దర్యాప్తు చేస్తున్నామని వెల్లడించారు.

# పక్కా ప్రణాళికతో పనులు పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** జిల్లాలోని అమ్మ ఆదర్శ పాఠశాల ఎంపికైన పాఠశాలల పనులను పక్కా ప్రణాళికతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులకు అదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయంలో అమ్మ అదర్శ పాఠశాలల మరమ్మతు పనులపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో నీటి సరఫరా,విద్యుత్ పరికారల ఏర్పాటు మరుగుదోడ్ల మరమ్మత్తు, నీటి సదుపాయం, మరమ్మత్తులను వెంటనే నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు.సిరిసిల్ల వేములవాడ మున్సిపల్ పరిధిలో ఎన్ని పాఠశాలలో పనులు మొదలు పెట్టాడం జరిగిందని,ఎన్ని పూర్తి అయ్యాయో వివరాలను అందిచాలని సూచించారు.అయా శాఖల అధికారులు సమన్వయంతో పనులను గడువు లోపు పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, జడ్పి సీఈవో ఉమారాణి, డిఈవో రమేష్, టిఎస్ఈడబ్ల్యూ ఐడిసి అనితా, డిపివో వీర బుచ్చయ్య, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ లావాణ్య,వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఇరిగేషన్ అమరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కారం కోసం దరఖాస్తుల ఆహ్వానం

**- జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త** ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ కోసం ఆసక్తి గల బాల, బాలికలు తమ దరఖాస్తులను జులై 31లోగా సమర్పించాలని జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 సంవత్సరాలలోపు బాల, బాలికలు ఆవిష్కరణ, సృజనాత్మక, సామాజిక సేవ, పర్యావరణం, క్రీడలు, కళలు, సంస్కృతి సైన్స్ టెక్నాలజీ, ఇతర రంగాల్లో ప్రతిభ చూపిన బాలల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని, ఆసక్తి, అర్హత గల వారు జులై 31లోపు ఆన్‌లైన్ హెచ్‌టిటిపి://అవార్డ్స్.జిఓవి.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాల కోసం 9032427241 ఫోన్ నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా సంక్షేమాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్‌లో ప్రవేశం కోసం దరఖాస్తుల ఆహ్వానం

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** 2024-25 సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్‌లో 3, 5, 8వ తరగతుల్లో ప్రవేశాల కోసం పెద్దపల్లి జిల్లాలోని గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు జూన్‌లోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ నందు జిల్లాకు చెందిన గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు మొత్తం 5 సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. తల్లిదండ్రులకు వార్షిక ఆదాయం అర్బన్ ప్రాంతంలో రెండు లక్షలు, రూరల్ ప్రాంతంలో 1.50లక్షలు ఉండాలని, ధ్రువీకరణ పత్రాలు ఆదాయం, కులం, బర్త్, స్టడీ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, పాస్ పోర్టు 2 సైజ్ ఫొటోలను జత చేసి పూర్తి చేసిన దరఖాస్తులను జూన్ 6లోగా కరీంనగర్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని, వచ్చిన దరఖాస్తుల నుంచి జూన్ 12 లాటరీ పద్ధతిలో ద్వారా ఎంపిక చేయనున్నట్లు, ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 9652118867 నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.



## నిర్దేశిత లక్ష్యం మేరకు ధాన్యం కొనుగోలు

# వేగవంతంగా పూర్తి చేయాలి

**- ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి ఆర్‌వి.కర్ణన్**

**- అకాల వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి**



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** జిల్లాలో యాసంగి పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని వైద్య, ఆరోగ్య శాఖ రాష్ట్ర సంచాలకులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి ఆర్‌వి.కర్ణన్ అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్‌తో కలిసి మండలంలోని గర్రెపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన అనంతరం ఆర్‌వి.కర్ణన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న రైతులతో మాట్లాడి, ధాన్యం కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. యాసంగి సీజన్‌లో నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని, ధాన్యం కొనుగోలు పూర్తి చేసిన తర్వాత కొనుగోలు కేంద్రాలను మూసివేయాలని, అకాల వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ రైతుల వద్ద నుంచి మద్ధతు ధరపై ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని ఆదేశించారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్పాలిన్ అందుబాటులో ఉండేలా చూడాలని, రైతులకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మెనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు, తదితరులున్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలలో అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా అధికారి

**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో గల ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల బాలురు, ప్రాథమిక పాఠశాల బాలికలు ఆబాది ఎస్‌సి కాలనీ పాఠశాలలను జిల్లా జనరల్ మేనేజర్ ఇండస్ట్రీస్ నవీన్ కుమార్ ప్రత్యేక అధికారి అమ్మ ఆదర్శ పాఠశాలల పని తీరుపై సందర్శన చేశారని మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా స్పెషల్ అధికారి మాట్లాడుతూ... ఏఈ తో మాట్లాడి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు అన్ని పనులను పూర్తిస్థాయి నాణ్యతతో పాఠశాలలు బాగుపడే విధంగా విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పనిచేయాలని సూచించారు. అదే విధంగా ప్రధానోపాధ్యాయులతో మాట్లాడుతూ... విద్యార్థుల సంఖ్యను తప్పకుండా పెంచే ప్రయత్నం చేసి ఇట్టి పనులను మీరు కూడా ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే వెంటనే మా దృష్టికి తీసుకురావాలని చెప్పారు. అనంతరం మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ... అర్బన్ పరిధిలో గల అన్ని పాఠశాలలో కరెంటు పనులు, టాయిలెట్ రిపేర్లు, నీటి వసతి ఏర్పాట్లు, మేజర్, మైనర్ రిపేర్లు జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి రోజు వీటి యొక్క వివరాలను జిల్లాకు తెలపడం జరుగుతుందని అన్నారు. మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ వరుణ్ కుమార్ మాట్లాడుతూ... ఉన్నతాధికారులు ఇచ్చిన గైడెన్స్ ప్రకారం అన్నింటిని జాగ్రత్తగా పరిశీలన చేస్తూ పనులు చేపట్టడం జరుగుతుందని, ఇచ్చిన గడువు కంటే ముందుగానే పూర్తి చేసే దిశగా ప్రయత్నాలు చేస్తున్నామని వారికే తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జె. పద్మ, పూర్ణచందర్, మనెమ్మ, మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ ఆకాష్, సాయి, పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మౌనిక, స్వరూప, షమీమ్ భేగం, సిఆర్‌పిలు సురేష్, రవి, గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.



# కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలకు ప్రత్యేక అభినందనలు

**- అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు రైతులకు వ్యవసాయ అనుబంధరంగాలలో పరిజ్ఞానాన్ని అందించి, పంట ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ తెలిపారు.భారత దేశంలో కృషి విజ్ఞాన కేంద్రాలు ఏర్పాటు చేసి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం, రామగిరి ఖిల్లా స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్ర వేత్త బృందం సోమవారం అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్‌ను సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో కలుసుకొని స్వర్ణోత్సవ వేడుకలకు సంబంధించిన టార్చ్‌ను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న ఈ స్వర్ణోత్సవాల సందర్భంగా శాస్త్రవేత్తల బృందాన్ని అదనపు కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, రామగిరి కృషి విజ్ఞాన కేంద్రం ఖిల్లా ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం డాక్టర్ వై.వెంకన్న, బి.భాస్కర రావు, డాక్టర్ వినోద్‌కుమార్, డాక్టర్ కిరణ్‌పెల్లి, బి.నవ్య, డాక్టర్ అర్చన తదితరులున్నారు.



# జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**- భక్తులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పించాలి**

**- అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కొండగట్టులో నిర్వహించే హనుమాన్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అధికారులను ఆదేశించారు.30 మే 2024 నుండి 01 జూన్ 2024 వరకు కొండగట్టు వేం చేసి యున్న శ్రీ ఆంజనేయ స్వామి జయంతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.జయంతి సందర్బంగా హోమం,పూజ,అర్చనాది సేవలతో పాటు దార్మిక ఆద్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడునని తెలిపారు.ఈ సందర్బంగా జయంతోత్సవం తరవున ఆహ్వాన ప్రతులను పోస్టర్‌ను కలెక్టర్ సోమవారం రోజున తన చాంబర్‌లో ఆవిష్కరించారు.ఈ సందర్బంగా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష మాట్లాడుతూ హనుమాన్ జయంతి కార్యక్రమాలు 29 తేది నాడు సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు యాగశాల శుద్ది పుణ్యాహవచనం,అఖండ దీప స్థాపన,30 తేది నాడు ఉదయం 6 గంటలకు యగశాల శుద్ది,పుణ్యాహవచనం, అంకురార్పణ,అఖండ దీపస్థాఫన,స్వస్తి వాచనం,రక్షాబందనం,ఋత్విక్ వరణం,అరుణి మదనం,దేవతాహ్వానం,అగ్ని జప్రతిష్ట హావనం,అభిషేకం ధ్వజారోహనం,నవగ్రహ స్థాఫన,పారాయణాలు నైవేద్యం,తీర్ద ప్రసాదం, సాయంత్రం 5 గంటలకు హోమం మహా నైవేద్యం మంత్రపుష్పం,తీర్థ ప్రసాద వినియోగం సాంస్కృతిక భక్తి కార్యక్రమాలు.31 నాడు ఉదయం 9 గంటలకు హోమం నవగ్రహ ఆరాధన,సుందరకాండ పారాయణం,అభిషేకం ఉంటుంది.01 మే 2024 నాడున ఉదయం 3 గంటలకు తిరుమంజననం,ద్రావిడ ప్రబంధ పారాయణం ఉదయం 9 గంటలకు హావనం,శ్రీస్వామి వారికి పంచామృత క్షీరాభిషేకం,సహస్రనాగవల్లి అర్చన ఉదయం 10 గంటలకు తులసి అర్చన హోమం,మద్యాహ్నాం 12.30 పూర్ణాహుతి,స్నపన తిరుమంజనం,ఊయల సేవ,మంత్రపుష్పం, సాయంత్రం 5 గంటటకు ఆరాధన,సాయంత్రం 5 గంటల 30 నిమిషాలకు సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం,6.30 కి అమ్మవారి కుంకుమార్చన,ఒడిబియ్యం,7.30 కి సహస్ర దీపాలంకరణ,9 గంటలకు గరుడ వాహన సేవ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దివాకర్,కలెక్టరేట్ ఎవో హన్మంతరావు,కొండగట్టు ఆలయ ఈవో చంద్రశేఖర్,డిప్యూటీ ఈఓ అంజయ్య పాల్గొన్నారు.